**విలేఖరులు కావలెను**

ప(త్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

సంపుటి: 03 | సంచిక : 55 | బుధవారం, సెప్టెంబరు 25, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2




## తెలంగాణలో రేవంత్ కుటుంబం దోపిడీ

**కాంగ్రెస పార్టీకి ఓటు వెయ్యలేదనే కక్షతో పేదల ఇళ్ల కూల్చివేత**

**కేసీఆర్ రావాలని ప్రజలు కోరుతున్నారు**

**అరికెపూడికి కండువా కప్పిన సన్నాసెవరు?**

**ఏపీలో బాబు.. వారంలోనే పింఛన్ల పెంపు**


**ఇక్కడ పది నెలలైనా రేవంత్‌కు చేతకాలే**

**వైద్య ప్రవేశాలపై మొద్దునిద్ర వీడేదెప్పుడు?**

**రాష్ట్ర సర్కారుపై కేటీఆర్ ధ్వజం**

హైదరాబాద్, సెప్టెంబరు 24 : తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబం దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి అయ్యప్ప సొసైటీలో ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, కమీషన్లు,

(మిగతా 2వ పేజీలో)



# 'మూసీ' నిర్వాసితులకు డబుల్ ఇళ్లు!

**చెరువులు, నాలాల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో నివసిస్తున్న అర్హులైన పేదలకూ కేటాయింపు**

**మూసీ రివర్‌ఫ్రంట్‌పై సమీక్షలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**జల వనరుల పరిరక్షణ చర్యల్లో పేదలు రోడ్డున పడొద్దు**

**వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపాలి**

**ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణకు గురవకుండా గట్టి పర్యవేక్షణ**

**సీసీ కెమెరాలతో నిఘా పెట్టాలని ఆదేశం**

**శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రోరైల్ విస్తరణ**

హైదరాబాద్: మూసీ పరీవాహక ప్రాంతంతోపాటు హైదరాబాద్‌లోని చెరువులు, నాలాల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నివసిస్తున్న అర్హులైన పేదలెవరూ నిరాశ్రయులు కావడానికి వీల్లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. జల వనరుల పరిరక్షణలో పేదలు రోడ్డున పడవద్దని, అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. నీటి వనరుల పరిరక్షణకు వారు సహకరించేలా ఒప్పించడంతోపాటు అర్హులైన పేదలకు భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ మేరకు అర్హులైన పేదల వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ మంగళవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మూసీ రివర్ ఫ్రంట్, మెట్రో రైలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. నగరంలోని అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలన్నారు.

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు తేల్చండి**

ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు అన్నింటినీ గుర్తించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని.. ఆక్రమణల వివరాలన్నీ సేకరించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని సూచించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలు ఉండాలని పేర్కొన్నారు.

**ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు**

శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఏర్పాటు చేయాలని, దీనిపై పూర్తిస్థాయి నివేదికను రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. పాతబస్తీ మెట్రో విస్తరణ పనులను

(మిగతా 2వ పేజీలో)



## ఆ 3 రాష్ట్ర రోడ్లను హైవేలు చెయ్యండి

**వికారాబాద్‌లో రహదారుల అభివృద్ధికి నిధులివ్వండి..**

**కేంద్ర మంత్రి గడ్కరీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ విజ్ఞప్తి'**

**8 ఎన్‌హెచ్ 63 విస్తరణకు 100 కోట్లు మంజూరు: ఎమ్మెల్యే వివేక్**

వికారాబాద్, సెప్టెంబరు24 : వికారాబాద్ నియోజకవర్గం మీదుగా వెళ్లే మూడు 'రాష్ట్ర రహదారులను' జాతీయ రహదారులగా అప్‌గ్రేడ్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. అలాగే, వికారాబాద్ నియోజకవర్గంలోని మరో ఏడు రహదారుల అభివృద్ధికి

(మిగతా 2వ పేజీలో)



# సనాతన ధర్మం కోసం ప్రాణాలైనా ఇస్తా

చేతులెత్తి నమస్కరిస్తున్నా.. ఆ ధర్మానికి హానిపై మౌనం సరికాదు

లౌకికవాదం అనేది వన్‌వే కాదు టూ వే.. దానికి భంగం కలిగితే కచ్చితంగా నిలదీస్తా

మదమెక్కి మాట్లాడుతున్న పొన్నవోలు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం

ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా దుర్గ గుడి మెట్లు కడిగిన జనసేనాని

విజయవాడ(వన్‌టౌన్), సెప్టెంబరు 24: సనాతన ధర్మానికి హాని కలిగితే ఎటువంటి పరిస్థితిలోనూ ఊరుకునేది లేదని, ప్రాణాలు ఇచ్చేందుకైనా తాను సిద్ధమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. "చేతులెత్తి నమస్కరిస్తున్నా.. సనాతన ధర్మానికి హాని జరిగితే మౌనంగా ఉండటం మంచిది కాదు" అని రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి అన్నారు. తిరుమలలో లడ్డూ కల్తీ వ్యవహారంలో వెంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి క్షమాపణలు కోరుతూ ఆయన 11 రోజుల ప్రాయశ్చిత దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానం గుడి మెట్ల మార్గాన్ని నీళ్లు పోసి కడిగి శుభ్రం చేశారు. పసుపు రాసి కుంకుమ అద్దారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం ఆయనకు వేద పండితులు, అర్చకులు ఆశీస్సులు అందచేశారు. అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. "తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై హిందువులందరూ కలిసికట్టుగా మాట్లాడాలి. దీనిపై మౌనం మంచిది కాదు. వైసీపీ వాళ్ల మాటలు మరింత వేదన కలిగిస్తున్నాయి. తప్పును ఒప్పుకోకుండా బుకాయింపులతో కాలక్షేపం చేస్తున్నారు. తప్పు జరిగినప్పుడు ప్రాయశ్చితం చేసుకుంటామని చెప్పాలి. అంతేకానీ ఇష్టానుసారం మాట్లాడటమేమిటి? దుర్గగుడిలో వెండిరథం సింహాల ప్రతిమలు మాయమైతే అప్పట్లో వైసీపీ నాయకులు అవహేళన చేస్తూ మాట్లాడారు. ఆ వ్యాఖ్యలు నాడు క్రైస్తవులో, మరొకరో చేయలేదు. చేతులకు తాళ్లు కట్టుకుని బొట్టుపెట్టుకునే హిందువులే మాట్లాడారు" అన్నారు.

**నాడు వందల ఆలయాల ధ్వంసం..**

వైసీపీ హయాంలో వందల ఆలయాలను ధ్వంసం చేశారని, దేవతల విగ్రహాలను అపవిత్రం చేశారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. రామతీర్థంలో


(మిగతా 2వ పేజీలో)

## జగన్‌కు షాక్... రాజ్యసభ సభ్యత్వానికి కృష్ణయ్య రాజీనామా


**::: ఆమోదించిన చైర్మన్**

**ఆ స్థానం ఖాళీ అయిందంటూ బులెటిన్ విడుదల**

**2022లో కృష్ణయ్యను రాజ్యసభకు పంపిన వైసీపీ**



తెలంగాణ బీసీ నేత ఆర్.కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి నిన్న రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాజ్యసభ చైర్మన్ నేడు ఆమోదించారు. 2022 జూన్?లో ఆర్.కృష్ణయ్యను వైసీపీ రాజ్యసభకు పంపించింది. తెలంగాణకు చెందిన బీసీ నేతను రాజ్యసభకు పంపించడంపై అప్పుడు చర్చ జరిగింది. అయితే ఆయన అనూహ్యంగా నిన్న రాజీనామా చేశారు. వైసీపీకి 11 మంది రాజ్యసభ సభ్యులు ఉండగా, మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు ఇదివరకే రాజీనామా చేశారు. తాజాగా ఆర్.కృష్ణయ్య రాజీనామా లేఖను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు. దీంతో వైసీపీ రాజ్యసభ సభ్యుల సంఖ్య 8కి పడిపోయింది. ఆర్.కృష్ణయ్య స్థానం ఖాళీ అయిందంటూ రాజ్యసభ చైర్మన్ బులెటిన్ విడుదల చేశారు.



# యూనివర్సిటీలకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్

ప్రభుత్వ వర్సిటీలను బలోపేతం చేయాలి

విద్యా ప్రమాణాల్లో ర్యాంకులు మెరుగుపర్చాలి

ఉన్నత విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి

అమరావతి, సెప్టెంబరు 24 : గత ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల ఉన్నత విద్యా రంగం గాడి తప్పిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ రంగాన్ని పట్టాలెక్కించి తిరిగి గాడిలో పెట్టేందుకు స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా ప్రమాణాలు, ఇతర అంశాల్లో యూనివర్సిటీల ర్యాంకులు మెరుగుపరిచేందుకు ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో ఉన్నత విద్యాశాఖపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. మరోవైపు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించాలని, దానివల్ల విద్యారంగంలో అవకాశాలు

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణలో రేవంత్ కుటుంబం దోపిడీ

సెటిల్‌మెంట్ల దందా నడిపిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తనతో చెప్పారని తెలిపారు. సీఎం, ఆయన బంధువులు చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ధమాల్ అయిందన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్న కారణంతో వారిపై రేవంత్‌రెడ్డి సర్కారు పగబట్టినట్లుగా వ్యవహరిస్తోందన్నారు. హైడ్రా పేరుతో పేదల బతుకులను రోడ్డుపాలు చేస్తున్నారని మండిపడ్డారు. “హైడ్రాకు అందరూ సమానమని చెబుతూనే.. సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డికి మాత్రం ముందుగా నోటీసులిచ్చారు. పేదల ఇళ్లను మాత్రం పిల్లలు పుస్తకాలు తెచ్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా కూలుస్తున్నారు” అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కాంగ్రెస్ నేతలు పట్నం మహేందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లను కూలగొట్టాలని సవాల్ విసిరారు. పేదల ఇళ్లను కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని, బాధితులకు అండగా పోరాటం చేస్తామని ప్రకటించారు. “తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటారు. ఆయన ఆనవాళ్లు చెరిపేయడం మీ వల్లకాదు చిట్టినాయుడూ” అని వ్యాఖ్యానించారు.




**ఆ ఎమ్మెల్యేల బతుకు బస్టాండే..**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల బతుకు బస్టాండ్ అయిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. “మనం మనోడు కాదంటున్నాం. కాంగ్రెస్ వాళ్లూ మావాడు కాదంటున్నారు. దీంతో వాళ్లు ఎటూ కాకుండా పోయారు. వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు” అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకున్నారన్న మంత్రి శ్రీధర్‌బాబు.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన సన్నాసి, దౌర్భాగ్యుడు ఎవరో చెప్పాలన్నారు. వృద్ధులకు పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని ఏపీలో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే అమలు చేశారని కేటీఆర్ తెలిపారు. ఇక్కడ రేవంత్‌కు మాత్రం చేతనైతలేదని విమర్శించారు. ఇక వైద్య విద్య ప్రవేశాలకు నిర్ణీత గడువు ముగుస్తోందని, ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడెదెప్పుడంటూ కేటీఆర్ ‘ఎక్స్’ వేదికగా ప్రశ్నించారు. కాగా, బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయమంత్రిననే విషయాన్ని మరిచిపోయారంటూ కేటీఆర్ విమర్శించారు. అమృత్‌లో అవినీతి జరిగిందని ముందుగా చెప్పింది బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అని, కానీ.. ఆయన ఇప్పుడు దొంగపిల్లిలా కళ్లు మూసుకున్నారని వ్యాఖ్యానించారు. తాము మొత్తం ఆధారాలతో బయటపెట్టాక చిల్లర మాటలెందుకని, సీవీసీకి సిఫారసు చేయడమెందుకని ప్రశ్నించారు.

# సనాతన ధర్మం కోసం ప్రాణాలైనా ఇస్తా

రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే సంయమనం పాటించామన్నారు. “భారతదేశంలో సెక్యులరిజం వన్ వే కాదు..రెండువైపుల నుంచీ ఉండాలి. ఇతర మతాల ఆచారాలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగితే ఎలా స్పందిస్తున్నారో.. హిందువుల మనోభావాలకు, ఆచారాలకు, సంప్రదాయాలకు, ధర్మాలకు విఘాతం కలిగితే అంతే స్థాయిలో స్పందించాలి. దేశంలో అన్ని మతాలకు సమాన హక్కులు ఉన్నాయి. తిరుమల ఘటన వంటిది ఏ మసీదులోనో, చర్చిలోనో జరిగితే వైసీపీ నాయకులు ఇలానే మాట్లాడతారా?” అని ప్రశ్నించారు.

**పొన్నవోలూ.. జాగ్రత్త!**


మాజీ ఏజీపీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి మదమెక్కి మాట్లాడుతున్నారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. “పందికొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని, తక్కువ ధర గల నెయ్యిలో ఎలా కలుపుతారని పొన్నవోలు అంటున్నారు. భక్తుల మనోభావాలను మరింత దెబ్బకొట్టేలా ఆయన మాటలున్నాయి. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని విచారణకు రమ్మంటే రికార్డులు తనకు పంపించాలంటున్నారు. మరో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమలలో పెద్ద యాక్టింగ్ చేశారు. ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి ఎక్కడ ఉన్నారు?” అని పవన్ నిలదీశారు.

**ప్రకాషరాజ్, కార్తి గుర్తుంచుకోండి**

నటుడు ప్రకాషరాజ్ సున్నిత అంశాల విషయంలో తెలుసుకుని మాట్లాడాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకాషరాజ్ తనకు మంచి మిత్రుడని, అతనిపై ఎంతో గౌరవం ఉందని, అయితే సనాతన ?ధర్మ పవిత్రతకు భంగం కలిగినప్పుడు మాట్లాడటం కూడా తప్పే అని ప్రకాష్ రాజ్ చెబితే ఎట్లా అని ప్రశ్నించారు. లడ్డూ విషయంలో జోకులు వేయడం సరికాదని తమిళ నటుడు కార్తిని ఉద్దేశించి అన్నారు. “సినీ ఫంక్షన్‌లో లడ్డూ సున్నిత అంశం అంటూ (కార్తి) సరదాగా మాట్లాడారు. అలా అనొద్దు. నేను నటులను గౌరవిస్తా. మీరు ఒకటికి వందసార్లు ఆలోచించుకుని మాట్లాడండి” అని అన్నారు. ఇదే తప్పు ఓ మసీదుకు, చర్చికి జరిగితే ఇలానే మాట్లాడతారా? అని ప్రశ్నించారు. “ఇదేనా మీరు చెబుతున్న లౌకిక వాద ధర్మం? సనాతన ధర్మం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. తోటి హిందువులను సాటి హిందువులే తూలనాడటం మానుకోవాలి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పల్లె పల్లెకు ప్రాయశ్చిత్త దీక్ష!.. కార్యాచరణ సిద్ధంచేసిన జనసేన**

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష లక్ష్యాన్ని పల్లెపల్లెకు తీసుకువెళ్లేందుకు ఆ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. జనసేనాని పిలుపుపై వీర మహిళలు, జనసైనికులు, క్రియాశీలక సభ్యులు తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆయన దీక్ష 9వ రోజుకు చేరుకున్నప్పటి నుంచి మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు చేపడతారు. అందులోభాగంగా ఈ నెల 30వ తేదీ సాయంత్రం రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహిస్తారు. అక్టోబరు 1వ తేదీన ప్రతి ఒక్కరూ ”ఓం నమో నారాయణాయ” అనే మంత్రాన్ని సామూహికంగా ఆలయాలు, యోగా కేంద్రాలు, నివాసాల్లో పఠిస్తారు. 2వ తేదీన నగర సంకీర్తన కార్యక్రమాలు చేపడతారు. దీక్ష పరిసమాప్తం అయ్యే చివరి రోజు 3వ తేదీన ఆలయాల్లో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.



# యూనివర్సిటీలకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్

పెరుగుతాయని చెప్పారు. యూనివర్సిటీల్లో అధ్యాపకులు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు జారీచేయాలని ఆదేశించారు. మారుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కోర్సులు, కరిక్యులమ్ మార్చాలని, ఇందుకోసం దేశవిదేశాల్లో అధ్యయనం చేసి వచ్చే ఏడాది నుంచి కరిక్యులమ్‌లో మార్పులు చేయాలని ఆదేశించారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ప్రస్తుతం 36 శాతం ఉందని, దాన్ని 2029 నాటికి 60 శాతానికి పెంచాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. విద్యార్థుల సర్టిఫికెట్లు నవంబరులో డీజీ లాకర్‌లో పెట్టాలని సీఎం ఆదేశించారు. విద్యార్థులకు జాయింట్ డిగ్రీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. యూనివర్సిటీలకు ప్రస్తుతం ఎనిమిది రకాల చట్టాలున్నాయని, వాటి స్థానంలో ఒకే చట్టం తీసుకురావాలని ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం ఆమోదం తెలిపారు. అలాగే ఐఐఈ, ఐఐఎంలలో మాదిరి యూనివర్సిటీల్లో బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఛైర్‌పర్సన్‌లుగా ప్రముఖ పారిశ్రామికవేత్తలను నియమించాలన్నారు. పీపీపీ విధానంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. టాలెంట్ డెవల్‌పమెంట్ అండ్ ఎడ్యుకేషన్, ప్రమోట్ స్టార్టప్ ఎకో సిస్టం, రిసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్, గవర్నెన్స్ అండ్ ఎథిక్స్ అంశాల ప్రాతిపదికన యూనివర్సిటీ ఏర్పాటు జరగాలని ఆదేశించారు. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు రావాలని, దీనికోసం ఓ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి వాటి ప్రతిష్టను దెబ్బతీసిందని, ఇప్పుడు సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సమీక్షలో మంత్రి నారా లోకేశ్, ఉన్నతాధికారులు సౌరభ్ గౌర్, పోలా భాస్కర్, గణేషకుమార్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

**ఆర్టీజీ ద్వారా పౌర సేవలపై ప్రత్యేక ప్రాజెక్టు**

రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతి సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉన్న రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. 2024లో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారి మంగళవారం ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించారు.

**నేడు వరద బాధితులకు పరిహారం**

అమరావతి, సెప్టెంబరు 24: విజయవాడలో వరద బాధితులకు రాష్ట్రప్రభుత్వం బుధవారం నష్టపరిహారాన్ని అందించనుంది. సీఎం చంద్రబాబు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ నుంచి నేరు గా నష్టపరిహారం సొమ్మును బాధితుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఎన్యూమరేషన్ పూర్తి కావడంతో అర్హులైన బాధితులందరికీ వారి ఖాతాల్లో పరిహారం డబ్బులు జమ చేయనుంది. వరదలతో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపులు కూడా ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని సంబంధి త అధికారులను సీఎం ఆదేశించారు. భారీ వర్షాల తో రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో ఆస్తులు, పంటల కు తీవ్ర నష్టం వాటిల్లింది. బుడమేరు వరదలకు విజయవాడలో పలుప్రాంతాలు ముంపునకు గురై, ప్రజలు అతలాకుతలమైన విషయం తెలిసిందే.

# ముడా కేసులో సిద్ధరామయ్యకు షాక్

**నిస్సందేహంగా దర్యాప్తు అవసరమని హైకోర్ట్ వ్యాఖ్య**



బెంగళూరు: మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టు మంగళవారం గట్టి షాక్ ఇచ్చింది. ఆయన సతీమణికి 14 స్థలాల కేటాయింపులో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనపై దర్యాప్తు జరిపేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఇచ్చిన అనుమతిని సిద్ధరామయ్య సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పిటిషన్‌లో వివరించిన అంశాలపై నిస్సందేహంగా దర్యాప్తు అవసరమని తెలిపింది. స్థలాల లబ్ధిదారు పిటిషనర్ కుటుంబ సభ్యురాలేనని గుర్తు చేసింది. ఈ కేసులో విచారణను నిలుపుదల చేయాలని ప్రజా ప్రతినిధుల కోర్టుకు గత నెల 19న జారీ చేసిన తాత్కాలిక ఆదేశాలను మంగళవారం రద్దు చేసింది.

**న్యాయ నిపుణులతో సంప్రదిస్తా: సిద్ధూ**

హైకోర్టు తీర్పుపై సిద్ధరామయ్య స్పందిస్తూ, తాను స్థలాల కేటాయింపు కేసులో దర్యాప్తును ఎదుర్కొనేందుకు సందేహించబోనన్నారు. అయితే, ఇటువంటి దర్యాప్తునకు చట్టం అనుమతిస్తుందా? లేదా? అనే అంశంపై న్యాయ నిపుణులతో చర్చిస్తానని చెప్పారు. తనకు రాజ్యాంగం, చట్టాలపై నమ్మకం ఉందని, అంతిమంగా సత్యమే విజయం సాధిస్తుందని తెలిపారు. బీజేపీ, జేడీఎస్‌ల ప్రతీకార రాజకీయాలకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం కొనసాగుతుందన్నారు.

**సిద్ధూ రాజీనామాకు బీజేపీ డిమాండ్**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. ముడా కేసులో స్వతంత్ర, స్వేచ్ఛాయుత దర్యాప్తునకు మార్గం సుగమం చేయాలని కోరింది. బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, గవర్నర్ ఆదేశాలను హైకోర్టు సమర్థించిందన్నారు.



# బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం

ముషీరాబాద్, జనసముద్రం న్యూస్ : హైదరాబాద్‌లోని వివిధ వార్తా సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లు టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. చీఫ్ గెస్ట్ గా కె శ్రీనివాస్ రెడ్డి గారు హాజరయ్యారు సమావేశంలో ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె శ్రీనివాస్ రెడ్డిని కోరారు. నగరంలోని వివిధ వార్తాపత్రికలలో పనిచేస్తున్న ఉద్యోగులు వార్తాపత్రికల ప్రచురణలో తమ పాత్రల ప్రాముఖ్యతను తెలియజేసారు మరియు వర్కింగ్ జర్నలిస్టులతో సమానంగా సంక్షేమ పథకాలు మరియు ప్రయోజనాల రూపంలో తమ సహకారాన్ని గుర్తించాలని కోరారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ, టీయూడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు టి.కోటిరెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలుపుతూ ఆర్టిస్టులు, లైబ్రేరియన్లు, స్కానింగ్ ఆపరేటర్లు అందరూ న్యూస్‌రూమ్‌లలో అంతర్భాగమని, వార్తాపత్రికల తయారీలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. బి శ్రవణ్ కుమార్, భాను ప్రసాద్ సింగీతం ఆధ్వర్యంలోని వివిధ శాఖల ఉద్యోగులు కె శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కె శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులుగా ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లందరికీ అర్హులైన అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.

## ‘ఎన్నారై’ మోసానికి ముగింపు పలకాల్సిందే

**పంజాబ్‌లో యూజీ మెడికల్ అడ్మిషన్లలో కోటా విస్తరణకు సుప్రీంకోర్ట్ నిరాకరణ**



న్యూఢిల్లీ: అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్, డెంటల్ అడ్మిషన్లలో ఎన్నారై కోటా పరిధిని విస్తరిస్తూ తీసుకున్న నిర్ణయంపై పంజాబ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులోనూ చుక్కెదురైంది. ఈ మోసానికి ముగింపు పలకాల్సిందేనని సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 15 శాతం కోటా కింద ఎన్నారైల దూరపు బంధువులైన అత్త, మామ, బామ్మ, తాత, కజిన్స్ వంటి వారిని చేర్చుకునేందుకు ఎన్నారై కోటాను విస్తరిస్తూ ఆగస్టు 20న పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 10న ఈ ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. మంగళవారం దీనిని విచారించిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. మోసానికి ముగింపు పలకాల్సిందేనని, దీనివల్ల మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారు అడ్మిషన్ కోల్పోతారని పేర్కొంది.

## ‘మూసీ’ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు!

వేగంగా చేపట్టాలన్నారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. దసరాలోపు మెట్రో విస్తరణపై పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలన్నారు.

**నేటి నుంచే ‘మూసీ’ పునరావాస ప్రక్రియ!**

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16 వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ రివర్ బెడ్ (నదీ గర్భం), బఫర్ జోన్లలో నివాసమున్న వారికి పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగిస్తారు. మూసీ ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన నేపథ్యంలో.. పునరావాస ప్రక్రియను బుధవారం ప్రారంభించనున్నారు. 10,200 మందిని నిర్వాసితులుగా గుర్తించారు. బుధవారం నుంచి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు.. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎక్కడెక్కడ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించారో వివరించనున్నారు. తొలుత రివర్ బెడ్‌లోని 1,600 ఇళ్లను తొలగిస్తారు. వారిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తారు. ఇక మూసీ బఫర్‌జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే సదరు నిర్మాణ ఖర్చుతోపాటు పట్టా ఉన్న భూమి విలువను పరిహారంగా చెల్లిస్తారు. డబుల్ బెడ్రూమ్ ఇంటిని కూడా కేటాయిస్తారు.

## ఆ 3 రాష్ట్ర రోడ్లను హైవేలు చెయ్యండి

నిధులు మం జూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రిని ఢిల్లీలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కోకాపేట్ ఓఆర్ఆర్ జంక్షన్–శంకర్‌పల్లి–మోమిన్‌పేట్–మర్పల్లి–బుదేరా రోడ్డు, తాండూరు–పెద్దేముల్–కోట్‌పల్లి–మోమిన్‌పేట్–సదాశివపేట రోడ్డు, వికారాబాద్–మోమిన్‌పేట్ రోడ్లను హైవేలుగా అభివృద్ధి చే యాలని విన్నవించారు. అలాగే, సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ పథకం(సీఆర్ఐఎఫ్) కింద తాండూరు– ధారూరు రోడ్డుకు రూ.45 కోట్లు, కొత్తగడి–బంట్వారం రోడ్డుకు రూ.50 కోట్లు, కేసారం–తొరమామిడి రోడ్డుకు రూ.60కోట్లు, వికారాబాద్– ధారూరు రైల్వేస్టేషన్ రోడ్డుకు రూ.55 కోట్లు, బషీరాబాద్–మైల్వార్ రోడ్డుకు రూ.35 కోట్లు, మారేపల్లి–మదనాంతపూర్ రోడ్డుకు రూ.40 కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు–రాంపల్లి–బంట్వారం రోడ్డుకు రూ.30 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, ఎన్‌హెచ్– 63 విస్తరణ, కొత్త రహదారి నిర్మాణానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖ రూ. 100 కోట్లు మంజూరు చేసిందని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. మరోపక్క, ఢిల్లీ పర్యటనలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

**సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం**

న్యూఢిల్లీ, సెప్టెంబరు24 : తెలంగాణ సుస్థిరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటున్నాయని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన న్యూఢిల్లీలో మంగళవారం జరిగిన పదో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ సదస్సులో ‘సుస్థిరాభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర’ అంశంపై గడ్డం ప్రసాద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరమైన అభివృద్ధి కోసం తెలంగాణ శాసనసభ రూపొందించిన చట్టాలే వివిధ రంగాల్లో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టాయని తెలిపారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేయడం రాష్ట్రంలో అన్ని వర్గాల సాధికారతకు ఉపయోగపడిందని పేర్కొన్నారు.





## జమ్మికుంటలో సుడిగాలి

## పర్యటన చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జమ్మికుంట

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం రోజున జమ్మికుంట మండలం మరియు జమ్మికుంట పట్టణంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటివద్దకి వెళ్లి అందచేశారు. జమ్మికుంట పట్టణం 30 వార్డులలో, జమ్మికుంట మండలంలో జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి, జమ్మికుంట పట్టణం, మడిపల్లి, శాయంపేట, నాగంపేట, తనుగుల, పాపక్కపల్లి, వావిలాల, నగురం, విలాసాగర్, బిజ్జిగిరి షరీఫ్, కోరపల్లి గ్రామాల్లో చెక్కులు పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా, బీఆర్ఎస్ పార్టీతో కలిసి పోరాటానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు. మంగళవారం నాడు ఆయన జమ్మికుంట అర్బన్, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ లో 43 చెక్కులు, మొత్తం12,26,500/- రూపాయల చెక్కులను,జమ్మికుంట రూరల్ లో 45 చెక్కులు, మొత్తం 10,75,000/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు ఆర్థిక భరోసా ఇవ్వడమే కాకుండా, ఆరోగ్యశ్రీ పథకం కింద అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికీ మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.పాడి కౌశిక్ రెడ్డి వర్షంలోనూ చెక్కులు పంపిణీ చేస్తూ ప్రజల నుండి విశేష అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సులబ్ కాంప్లెక్స్ లేక ఇబ్బందుల్లో ప్రజలు

### - ఇబ్బందులు గురవుతున్న మహిళలు

జన సముద్రం న్యూస్ భీమారం: ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం వెనుకబాటు గురవుతుందని స్వరాష్ట్ర స్వాధనే అన్ని సమస్యలకు పరిష్కారం అని అన్ని వర్గాల ప్రజలు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది తద్వారా పాలనా వికేంద్రీకరణ జరగాలని అప్పుడు ప్రజలకు తొందరగా ప్రభుత్వ ఫలాలు అందుతాయని 2016లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను నాలుగు జిల్లాలుగా ప్రభుత్వం విభజించింది నూతనంగా ఏర్పడిన మంచిర్యాల జిల్లాలో భీమారం నూతల మండలం గా ఏర్పడింది కానీ మండల కేంద్రంలో నేటి వరకు సులబ్ కాంప్లెక్స్ లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వాలు లక్షల కోట్లు ప్రజా సంక్షేమానికి ఖర్చు చేస్తున్నాం అని చెబుతున్న కింది స్థాయిలో వాస్తవ పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి ప్రభుత్వాలు మేము అది చేస్తున్నాం ఇది చేస్తున్నాం అంటూ చెబుతున్న నేటికీ చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకుండా ఉంటున్నాయి కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని తద్వారా ప్రజల సమస్యలు తొలగిపోతాయని ప్రజలు కోరుకుంటున్నారు



## నవ చైతన్య కాలానికి

## కమ్యూనిటి హాల్ మంజూరు ఎమ్మెలే కసిరెడ్డి నారాయణరెడ్డి.

జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్

ఆమనగల్ మున్సిపాలిటీ కేంద్రంలోని నవచైతన్య కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకై కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం నిర్మాణ దశలో ఐదు లక్షల రూపాయల చెక్కు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జంతుక జానయ్య పులికంటి మైసయ్య ,జంతుక బాలరాం, జంతుకు శంకర్, జంతుక కిరణ్ ,బాలకృష్ణ వగ్గు మహేష్ ,జంతుక సురేష్ ,ఒగ్గు వినయ్, శ్రీను ,రాజు ,శివ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యం రెడ్డి భౌతికయానికి నివాళులర్పించిన ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 24

ఖానాపూర్ నియోజకవర్గం లోని ఆదిలాబాద్ జిల్లా పట్టణంలోని

కాంగ్రెస్ నాయకులు దామోదర్ రెడ్డి తండ్రి ముత్యం రెడ్డి మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క ఆదిలాబాద్ పట్టణంలోని వారి నివాసనికి వెళ్లి ముత్యం రెడ్డి భౌతికాయానికి నివాళులు అర్పించారు. ముత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుఉన్నారు.

# చట్ట పరిధిలోనే ప్రశాంతమైన జీవితం

### మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు సత్యం గౌడ్.



జనసముద్రం న్యూస్ హుజురాబాద్ చట్ట పరిధిలో మొదలుకొని ప్రశాంతమైన జీవితం గడపవచ్చునని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రజాకవి రచయిత సామాజికవేత్త తత్వవేత్త బ్రహ్మశ్రీ నాగుల సత్యం గౌడ్ పేర్కొన్నారు. దీనికన్నా ముందు ఇటీవల సిఐగా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్యం గౌడ్ హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, బొకేను అందజేసి, పట్టు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు వ్యవస్థ పెండ్లి పోలీస్ ఏర్పర్చి, ప్రజలకు చేరువై , వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, శాంతిభద్రతల విషయంలో పోలీస్ పాత్ర అత్యంత కీలకమైంది అన్నారు. పోలీసు వృత్తినే దైవంగా నమ్మి, తమ వృత్తి ధర్మాన్ని సంపూర్ణంగా నిర్వర్తిస్తూ, వారి కర్తవ్య నిర్వహణలో తమ వంతు పాత్రను సంపూర్ణంగా పోషిస్తూ, సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతున్నారన్నారు. ప్రతి భారత పౌరుడు అంటరాని స్వార్థాన్ని వీడి, మనస్సాక్షికి కట్టుబడి, మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ, విలువైన వీరులుగా ఎదగాలన్నారు. స్వార్థం వీడిన ప్రతి మనిషి మహాత్ముడు మహనీయుడనని సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. యువత విద్యార్థులు ప్రేమ పేరిట తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని, చదువుతోటే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సమాజానికి విద్యార్థులే మూల స్తంభాలని సత్యం పేర్కొన్నారు. యువత ,విద్యార్థులు ప్రయోగకులై దేశభక్తిని పెంపొందించుకుంటూ దేశ రక్షణలో సిపాయిలు కావాలన్నారు. ప్రతి ఒక్కరు సేవ భావాన్ని పెంపొందించుకొని సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరు ధన కాంక్షను వీడి నిజాయితీగా మెధులుతూ, నిత్యజీవితంలో నిత్యం నిస్వార్థంగా జీవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాల మహానాడు కరీంనగర్ ఇన్చార్జి వర్కర్ తగురు స్వామి తదితరులు పాల్గొన్నారు

# దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకో

**హైడ్రాపైన కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**పేదల్ల గూడు కూల్చుతున్నారంటూ రేవంత్ రెడ్డి పై మండిపడ్డ కేటీఆర్**

**హైడ్రా పేరుతో పేదవాళ్ల బతుకులను రోడ్డుపై వేస్తున్నారు.**

**గరీబోళ్లకు ఒక న్యాయం. సీఎం అన్న తిరుపతి రెడ్డికి ఒక న్యాయమా?**

**హైదరాబాద్ లో అక్రమంగా పర్మిషన్ ఇచ్చిందే మీ కాంగ్రెస్ కాదా?**

**పేదవాళ్ల ఇళ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదు. వారికి అండగా ఉంటుంది.**

**రేవంత్ రెడ్డి కుటుంబం రాష్ట్రాన్ని పంచుకొని స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు.**

**మాదాపూర్ లో తిరుపతి రెడ్డి కమీషన్ల దుకాణం తెరిచిండని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పిండు**

**తెలంగాణ లో భవన్ లో పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్**



ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్)లిసెప్టెంబర్ 24 హైడ్రా పేరుతో పేదల కడుపులు కొట్టుదని (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కె తార క రామారావు అన్నారు పర్మిషన్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోకుండా కష్టపడి కట్టుకున్న పేదోళ్ల ఇళ్లను కూల్చడం అన్యాయమని మండిపడ్డారు.హైదరాబాద్ లో మనం భారీ మెజార్టీలతో క్లీన్ స్వీప్ చేసినం. హైదరాబాద్ లో కాంగ్రెస్ కు ఓటు వేయలేదని ప్రజలపై పగ బట్టిండు. ఆటో డ్రైవర్లు, బస్తీ వాసులు, పేదలపై సీఎం పగ బట్టిండు.సీఎం అన్నకు ఒక న్యాయం, గరీబోళ్లకు ఒక న్యాయమా?తిరుపతి రెడ్డిని ముట్టాలంటే ఆయనకు అన్ని భద్రతలు కల్పించారు.బీఆర్ఎసోళ్లు అడుగుతున్నారంటూ ఒక నోటీసు డ్రామా చేసి స్టే తెచ్చుకునేటట్టు చేశారు. కానీ గరీబోళ్లు పుస్తకాలు, సామాన్లు తీసుకుంటామంటే కూడా వారికి సమయం ఇవ్వటం లేదు. బిల్డింగ్ లు నిర్ధాక్షణ్యంగా కూల్చేస్తారు. పేదవాన్ని నిర్దాక్షణ్యంగా రోడ్డున పడేస్తున్నారు. మనం కన్ స్ట్రక్షన్ చేశాం. ఈయన మాత్రం డిస్ట్రక్షన్ చేస్తుండు. మనం డబుల్ బెడ్ రూమ్ లు, ఫ్లై ఓవర్లు, ఎస్టీపీలు కట్టినం. ఈ ముఖ్యమంత్రి మాత్రం 9 నెలల్లో బెదిరింపులు, కూలగొట్టుడు, బ్లాక్ మెయిలు చేస్తున్నాడు. నాగార్జున కు సంబంధించిన నిర్మాణాన్ని కూల్చేశారు మంచిదే. కానీ పర్మిషన్ ఇచ్చిందెవడు.ఎవ్వడు పర్మిషన్ ఇచ్చిండు వాళ్లపై చర్యలు తీసుకో దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్సే. మనం ఆక్రమణలను ప్రోత్సహించామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అసలు పర్మిషన్లు ఇచ్చినోళ్లను బయటకు తీయండి. అవన్నీ మీ కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన పర్మిషన్లే. నాగార్జునకు నోటీసులు ఇస్తే వాళ్లు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. పట్నం మహేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లు దమ్ముంటే కూలగొట్టు. పేదవాళ్ల కు ఎవరు అండగా లేరని వారిపై దౌర్జన్యం చేస్తారా? పేదవాళ్లే దిక్కులేక ఎక్కడైనా నాలాలపై ఇళ్లు కట్టుకుంటారు. మ్దానవత్వం ఉన్న ప్రభుత్వమైతే వాళ్లకు నోటీసులు ఇవ్వలే. లేదంటే వాళ్లకు వేరే ఇళ్లు ఇవ్వాలే. నీకు నీతి ఏమైనా ఉందా? మేము కట్టిన 40 వేల డబుల్ బెడ్ రూమ్ లు ఉన్నాయి. నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ ఇళ్లను పేదవాళ్లకు ముందు ఇవ్వు. హైడ్రా కు చుట్టం లేకపోతే అనుముల తిరుపతి రెడ్డి ని ఎందుకు వదిలిపెడుతున్నారు. పేదలకు అండగా ఉండేందుకు త్వరలోనే హైదరాబాద్ ఎమ్మెల్యేలతో మీటింగ్ పెడతాం వాళ్లకు అండగా ఉంటే కార్యక్రమాలను కేసీఆర్ గారి పర్మిషన్ తో చేపడతాం. మా కన్నా ఎక్కువ పనులు చేసి ప్రజలకు మంచి చెయ్యి. లేదంటే మేము ఊరుకోం.ప్రతిపక్షంలో ఉన్న సరే శేరిలింగంపల్లి కార్యకర్తల్లో ఎంతో కసి కనిపిస్తోంది. శేరిలింగంపల్లిలో బరాబర్ ఉప ఎన్నిక వస్తది. వాళ్లకు బుద్ది చెప్పాల్సిన అవసరముంది.ఏ తక్కువ చేసింది పార్టీ. ఎందుకు పార్టీ మారివన్. శ్రీధర్ బాబు అతి తెలివితో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకున్నారు అంటున్నారు. మరి శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన సన్నాసి, దౌర్భాగ్యుడు, వెధవ ఎవరో శ్రీధర్ బాబు చెప్పాలి. మనం మనోడు కాదంటున్నాం. వాళ్లు మనోడు కాదంటాడు. వాళ్ల బతుకు ఎటు కాకుండా పోయింది. ఇంటింటికి వెళ్లి నువ్వే చేర్చుకున్నవ్ కదా ముఖ్యమంత్రి ఇప్పుడు వాళ్ల బతుకు జూబ్లీ బస్టాండ్ అయ్యింది. మొన్నటి హైకోర్టు తీర్పుతో వాళ్ల గుండెల్లో వణుకు మొదలైంది. అందుకే నీతి బహ్యామైన పనులు చేస్తున్నారు. దమ్ము, ధైర్యం ఉంటే మేము ఎమ్మెల్యేల ను చేర్చుకున్నామని చెప్పు మంచి పనులు చేస్తే ఉప ఎన్నికలు పెట్టి గెలువు నువ్వు చేస్తున్నవి గలీజ్ పనులు. అటు ప్రజలుమీ ఢిల్లీ పెద్దలు కూడా చూస్తున్నారు. ఎన్ని హా మీలు ఇచ్చారో ఒక్కసారి గుర్తు చేసుకోండి. అవ్వ, తాతలకు నాలుగు వేలు ఫించన్ అన్నారు. ఉన్న రెండు వేలు కూడా దిక్కులేవు. ఆ రకంగా పెద్ద మనుషులను మోసం చేసిండు. గెలిచిన మరుసటి రోజే 2 లక్షల రుణమాఫీ చేస్తా అన్నాడు. 49 వేల కోట్ల రుణమాఫీ ని 12 వేల కోట్లతో సరిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు తమకు రుణమాఫీ కాలేదంటూ పొల్లాల్లో సెల్ఫీ లతో నిరసన చెబుతున్నారు. రైతు భరోసా అన్నాడు. కానీ అసలు సీఎం కుర్చీకే భరోసా లేని పరిస్థితి. ఖమ్మం బాంబా, నల్గొండ బాంబా అర్థం కాక భయంతో ఉన్నాడు. ఆడపిల్లలకు తులం బంగారం అన్నావ్. మీ ప్రభుత్వం వచ్చాక పెళ్లిళ్లు చేసుకున్న ఆడపిల్లలందరికీ బంగారం ఇవ్వలే. యువకులకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నట్లుగా ఒకే అబద్దాన్ని వందల సార్లు చెప్పి యువతను నమ్మించిండు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ కు తీసుకొచ్చి ఏటా 2 లక్షల ఉద్యోగాలంటూ నమ్మబలికారు. కానీ మనం ఇచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చామంటూ నోటికి వచ్చినట్లు సంఖ్య చెబుతుండు. నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చావంటే కేసీఆర్ ను తిడుతూ దబాయించి బెదిరిస్తున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారంట. సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ఫ్లై ఓవర్లు ఎక్కడ చూసిన కేసీఆర్ ఆనవాళ్లే కనిపిస్తాయి. తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటాడు చిట్టి నాయుడు. అయ్యప్ప సోసైటీలో తిరుపతి రెడ్డి ట్యాక్స్ వసూలు చేస్తున్నారు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యేనే చెప్పాడు. తిరుపతి రెడ్డి ఆఫీస్ కు వెళితే కమిషన్లు, సెటిల్ మెంట్ల దందా నడిపిస్తున్నారని మీ ఎమ్మెల్యేనే చెప్పారు. చిట్టి నాయుడు అన్నదమ్ముళ్లు ఏడుగురు మొత్తం తెలంగాణను పంచుకున్నారు. చిట్టి నాయుడు కు సంబంధించిన వాళ్లంతా తెలంగాణలో స్వైర విహారం చేస్తూ దోచుకుంటున్నారు. ముఖ్యమంత్రి బంధువులు, సీఎం చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ఢమాల్ అన్నది. ఇప్పటి వరకు ఈ సీఎం ఢిల్లీకి 23 సార్లు పోయిండు. రాష్ట్రంలో మాత్రం ఒక్క కొత్త పథకం కూడా పెట్టలేదు. వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తా అని చెప్పాడు కదా? మరీ ఒక్కటైనా చేసిండా?శేరిలింగంపల్లి కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదు. శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక వస్తది. మీ దాంట్లోంచే కొత్తగా ఒక ఎమ్మెల్యే వస్తాడు. మీకు ఏ బాధ వచ్చిన సరే ఒక్క ఫోన్ కాల్ వస్తాం. కొత్తగా కమిటీలు వేసుకుందాం. పార్టీ మారిన వాళ్లు బాధపడుతూ మళ్లీ వస్తామని చెబుతున్నారు. కేసీఆర్ యాదికి వస్తున్నాడు అని ఒక ముస్లిం సోదరుడు మాట్లాడుతున్నాడు. జేసీబీ వచ్చి ఇళ్లు కొట్టేస్తుంటే కేసీఆర్ నువ్వు రావాలని మరొక సోదరుడు అంటున్నాడు. మళ్లీ తెలంగాణలో కేసీఆర్ కావాలని అంతా కోరుకుంటున్నారు. తెలంగాణలో కేసీఆర్ గెలవటం ఖాయం. పదేళ్లు ఒక్క మత కల్లోలాలు లేకుండా పేదవాళ్లను కడుపులో పెట్టుకొని చూసుకున్నాం. బీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. చిట్టి నాయుడు ద్వారా మాత్రం తెలంగాణ అభివృద్ధి సాధ్యం కాదు.

# జైనూర్ పరిస్థితులను గవర్నర్ కు నివేదించిన మంత్రి సీతక్క

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ లో పర్యటించాలని వినతి**

**సానుకూలంగా స్పందించిన గవర్నర్**

**ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న సర్కార్**



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 24 హైదరాబాద్ లో మంగళవారం రోజున రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ది మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటిగా మారుస్తూ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లును ఆమోదించాలని వినతి పత్రం సమర్పించారు. మంగళవారం నాడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలసి రాజ్ భవన్ లో గవర్నర్ తో సమావేశమయ్యారు.ములుగు మున్సిపాలిటి అంశంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని జైనూర్ ఘర్షణ వివరాలను గవర్నర్ కు వివరించారు. ములుగును మున్సిపాలిటీ గా మారుస్తూ 2022 లో గత( బిఆర్ఎస్)ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసింది. అయితే సాంకేతిక సమస్యలతో ఇప్పటి వరకు ములుగు మున్సిపాలిటికి నోచుకోలేదు. జీహెచ్ఎంసీ చట్ట సవరణల బిల్లులోనే ములుగు మున్సిపాలిటి అంశాన్ని చేర్చారు. జీహెచ్ఎంసీలో కోఆప్షన్ సభ్యుల సంఖ్యలను 5 నుంచి 9 కి పెంచుతు, మైనారటి కోఆప్షన్ సభ్యుల సంఖ్యను 2 నుంచి 5 కు పెంచుతూ చట్టసవరణ చేసారు. అదే బిల్లులో ములుగు మున్సిపాలిటి అంశం ఉండటంతో బిల్లుకు అప్పటి గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ ఆమోదం తెలపలేదు. ఆ తర్వాత రాష్ట్రపతి కార్యాలయానికి బిల్లును పంపారు. దీంతో అప్పటి నుంచి బిల్లు పెండింగ్ లోనే ఉండిపోయింది. దీంతో ఆ బిల్లును ఆమోదించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్క గవర్నర్ ను విజ్ఞప్తి చేసారు. దీంతో పాటు ఆదిలాబాద్ లో ఈ మధ్య జరిగిన ఘర్షణ విషయాలనను, ప్రస్తుతం అక్కడ నెలకొన్న పరిస్థితులను, ఆదివాసులు, మైనారిటీ వర్గాల మధ్య సఖ్యత కుదుర్చేలా ప్రభుత్వం వైపు నుంచి జరుగుతున్నప్రయత్నాలను గవర్నర్ కు మంత్రి సీతక్క వివరించారు. గిరిజన ప్రాంతాల ప్రత్యేక పాలన అధికారిగా ఆదిలాబాద్ లో పర్యటించాలని గవర్నర్ ను సీతక్క కోరగా..గవర్నర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మీడియాలో సీతక్క మాట్లాడారు. ములుగు మున్సిపాలిటీ బిల్లుతో పాటు పెండింగ్లో వున్న ఇతర బిల్లులకు ఆమోదం తెలుపాలని గవర్నర్ ను కోరినట్లు చెప్పారు. ములుగు మున్సిపాలిటీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఉన్నందున....ములుగును మున్సిపాలిటిగా మార్చేందుకు ఏం చేయాలన్న దానిపై సీఎంతో చర్చిస్తామన్నారు. ములుగు లో ఓ గ్రామాన్ని దత్తత తీసుకునే ఆలోచనలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉన్నట్లు సీతక్క తెలిపారు. గ్రామాల జాబితాను గవర్నర్ కు పంపించినట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు సీతక్క వెల్లడించారు. ఆదివాసులు, గిరిజనుల హక్కులను కాపాడటంతో పాటు, వారి భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రధాన్యతనిస్తుందని సీతక్క మరో సారి స్పష్టం చేసారు. అయితే ములుగు మున్సిపాలిటి బిల్లు రాష్టపతి వద్ద పెండింగ్ లో ఉండటంతో ప్రభుత్వం ప్రత్యామ్నయ మార్గలను అన్వేశిస్తుంది. పెండింగ్ బిల్లును రికాల్ చేసి....ములుగును మున్సిపాలిటిగా మారుస్తూ కొత్త బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టేలా కసరత్తులు చేస్తోంది.

# అచ్చిరాని ఆర్ఎంపీ వైద్యం వికటించి యువకుని మృతి

## అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు పట్టించుకోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు

జన సముద్రం న్యూస్, భీమారం: భీమారం మండల వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి తద్వారా అధికారులు గర్భిణీలు పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వివరాల్లోకెళ్తే భారత దేశంలో గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు మరియు చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో భారత ప్రభుత్వం అంగన్వాడీలను ఏర్పాటు చేసింది కానీ ఇప్పటివరకు అద్దె భవనాలలో అంగన్వాడీలు కొనసాగుతున్నందున చిన్న పిల్లలు ఆటలాడుకోవడానికి సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అలాగే గర్భిణీ స్త్రీలు విశాలమైన కేంద్రాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పట్టించుకోని నూతన అంగన్వాడి కేంద్రాల నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు






## శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు

జనసముద్రం న్యూస్ హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. చదవడం కాకుండా సమాజం పట్ల అవగాహన అవసరం అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలంటే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, త్యాగం, శీలం విద్యార్థులకు పట్టుకొమ్మలు అన్నారు. నేటి యువతరం దేశ భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, తెలుగు అధ్యాపకులు మేకల నవీన్ కుమార్ ఎన్ఎస్ఎస్ గురించి ఎన్ఎస్ఎస్ గీతాలను ఆలపించారు. ఎన్ఎస్ఎస్ సేవా భావాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రవీణ్ పాటు అధ్యాపకులు నవీన్ కుమార్, భద్రయ్య, తిరుపతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన ఎంజేపీ విద్యార్థి.

జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట: సెప్టెంబర్ 24: ఈ నెల 19,20 న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన 10వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో ఎంజేపీ లక్షెట్టిపేట్ విద్యార్థి బి. విష్ణు హై జంప్ లో సిల్వర్ మెడల్ సాధించారని మంగళవారం ఎంజేపీ ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ మాట్లాడుతూ.... విద్యార్థులు అంకితభావం తో కష్టపడితే జాతీయ స్థాయిలో కూడా మెడల్స్ తీసుకొస్తారు అని చెప్పారు. కార్యక్రమం లో ఏటీపీ,పిడి,పీఇటీ, సిబ్బంది పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.



## చాకలి ఐలమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా చౌడాపూర్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో విద్యార్థులకు, క్వీజ్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది,

( జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 )చౌడాపూర్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతి జ్ఞపకర్థం మండల స్థాయి క్వీజ్ టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం జరిగింది మండలంలోని అన్ని స్కూల్లా నుంచి విద్యార్థులు ఈ పోటీ పరీక్ష లో పాల్గొనడం జరిగింది ఈ పోటీ పరీక్ష లో ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు తేదీ 26.09.2024 రోజు గురువారం రోజు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి రోజున గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరుగుతుందనియూవజన సంఘాల నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల జిహెచ్ఎం భాగ్యమ్మ మేడం, మరియు స్కూల్ ఉపాధ్యా బృందం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజీ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కులకచర్ల సొసైటీ పిఎసి ఎస్ వైస్ చేర్మెన్ నాగరాజు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ యూవజన సంఘాల నాయకులు బి. వెంకటేష్ చాకలి యాదయ్య ఎరుకలి కృష్ణయ్య స్కూల్ మాజీ చేర్మెన్ పుట్ట యాదయ్య పరిగి రాములు, మణికంత బోయిని బాల్ రాజు సైదుపల్లి అంజి రాములు సేవ్వ యాదయ్య గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ గ్రామ పెద్దలు పాల నర్సింలు పరిగిచెందు బాలు బాల్ రాజ్ గౌడ్ స్కూల్ చేర్మెన్ అలవేలు గోపాల్ సలీం నర్సింహా గ్రామ యూవకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చదివేది పదో తరగతి చేసేది డాక్టర్ పని పట్టించుకోని డీ ఏం అండ్ హెచ్ ఓ, పోలీస్ శాఖలు.



జనసముద్రంన్యూస్:లక్షెటిపేట: సెప్టెంబర్ 24: ఆర్ ఏం పీ ల అచ్చిరాని వైద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. జిల్లాలోని కొందరు ఆర్ ఏం పీ లు నిబంధనలు అతిక్రమించి స్థాయిని దాటి వైద్యం చేస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా మండలంలోని కొత్త కొమ్ముగూడెం కు చెందిన బత్తుల మధుకర్ (20)మృతికి శ్రీనివాస్ అనే ఆర్ ఏం పీ కారణమైనట్లు మృతుని బంధువులు ఆరోపిస్తూ, జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 18న మధుకర్ కు నీరసంగా ఉండడంతో స్థానిక ఆర్ఎంపీ బొడ్డు శ్రీనివాస్ ను పిలవగా ఇంటికి వచ్చి ఇతడికి సెలైన్స్ ఎక్కించాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు సరేనన్నారు. సెలైన్ లో ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత వణుకు రావడంతో ఆర్ఎంపీ వద్దకు అతని సోదరుడు వెళ్లి చెప్పగా మధుకర్ పరిస్థితి సీరియస్ గా ఉందని అతడు మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్ల వెళ్ళమన్నాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించి అక్కడి వైద్యుడు ఎంఆర్ఐ స్కాన్ చేయించాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలపడంతో ఎమ్మారై చేయించగా స్థానికంగా ఎవరితోనైనా వైద్యం చేయించారా? అని డాక్టర్ అడగగా అవును చేయించామని చెప్పడం జరిగిందన్నారు. దీంతో ఆ డాక్టర్ ఆర్.ఎం.పీ చేసిన వైద్యం వల్లనే బ్రెయిన్ ఇన్ఫెక్షన్ అయ్యిందన్నారు. అక్కడి నుంచి కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్‌ను సంప్రదించగా ఇన్ఫెక్షన్ సోకిందన్నారు. దీంతో వెంటనే హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రికి తరలించమని చెప్పడంతో అక్కడినుండి హైదరాబాదుకు తరలించడంతో మూడు రోజులు అనంతరం



చివరకు మధుకర్ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడన్నారు. వివాదాస్పదంగా ఆర్ ఏం పీ ల వైద్యం....మండలంలో గత నెల రోజుల క్రిందట జరిగిన ఓ ఆర్ఎంపీ ఉద%శీ%తం మరువకముందే మరో ఆర్ఎంపీ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలిచాడు. ఇటీవల హాజీపూర్, ఇటిక్యాల, లక్షెట్టిపేట పట్టణంతో పాటు కొత్త కొమ్ముగూడెం సంఘటనలు ఆర్ ఏం పీ ల వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పోగొడుతున్నాయి. సైలైన్స్ పెట్టడం, ఆంటీ బయోటిక్స్ రాయడం ఆర్ ఏం పీ లకు మామూలు విషయంగా మారింది. చదివింది పదో తరగతి చేసేది ఏం బీ బీ ఎస్ లాగా వైద్యం కావడంతో రోగుల ప్రాణాలకు గ్యారంటీ లేకుండా పోతుంది. పట్టించుకోని డీ ఏం అండ్ హెచ్ ఓ, పోలీసులు....ఆర్ ఏం పీ ల వైద్యంతో రోగులు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్న లేదా మరణిస్తున్న వైద్య, పోలీసు శాఖలు సక్రమంగా స్పందించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. క్రిమినల్ కేసులు పెట్టి క్లినిక్ లను సీజ్ చేయాల్సిన వారు 'మాములుగా' తీసుకుంటున్నారనే ప్రచారం ఉంది. ఇకనైనా వైద్యాధికారులు, పోలీస్ శాఖ మేల్కొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సుధాకర్ అన్నివిధాలా విధేయుడే



జన సముద్రం (డోర్నకల్ డివిజన్) రైతు బిడ్డగా. రైతు కష్టం తెలిసిన యువనేత.. గత పాలకుల హయాంలో రైతుల పక్షాన పోరాడిన నాయక్. రైతుల అభ్యున్నతి కోసం చిన్న వయస్సులో గళం విప్పి. అన్ని వర్గాల నాయకులు మెప్పు పొందిన యువనేత.అన్నిటికి మించి అందరితో తలలో నాలుకల కలిసిపోయే తత్వం ఆయన స్వభావం.కొన్ని ఏళ్లుగా పార్టీకి విశేష సేవలు అందిస్తూ. అభ్యుదయ భావాలు కలిగిన గిరిజన నేత మార్కెట్ కమిటీ చైర్మెన్ కు సరిపోయే లంబాడీల ముద్దు బిడ్డ తన ఇంటర్ విద్యాభ్యాసంలోనే కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చి. కాంగ్రెస్ కుటుంబంలో చేరి నేటికీ అందులో కొనసాగుతూ గిరిజన యువనేతగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి సీరోల్ మండలం రేకుల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ సుధాకర్ నాయక్ గత అసెంబ్లీ ఎన్నికల సమయం లో పి హెచ్ డి పట్టా పొందే అవకాశం ఉందని తెలిసి ఎన్నికల నిమిత్తం వాయిదా వేసుకుని పార్టీ కోసం శ్రమించాడు గిరిజన శక్తి నీయోజక వర్గ ఇన్చార్జి గా పని చేస్తు గిరిజనుల అభ్యున్నతి కోసం పోరాడారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి విద్యతోనే ఉన్నత శిఖరాలు అని నమ్మి పాఠశాల విద్య అనంతరం ఉన్నత చదువులు వేరే ప్రాంతాల్లో చదువుతూ నాడు కాంగ్రెస్ పట్ల మక్కువతో %చీూఖ×% లో చేరారు. అనంతరం 2009 డిగ్రీ విద్యనభ్యసిస్తున్న ఎన్ ఎస్ యూ ఐ లో తెలంగాణ మలి దశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటం జరిగింది. 2012 - 2014 ఉవ్వేత్తున లేచిన తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషించారు. పీజీ విద్య విశ్వవిద్యాలయంలో చదువుతూ నుంచి విద్యార్థి నాయకుడిగా తెలంగాణ పోరాటానికి ముందుండి నడిపించారు. 2016లో అదే యూనివర్సిటీలో కాంగ్రెస్ ఎన్ ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ విభాగం నుంచి పని చేస్తూ విద్యార్థుల సమస్యలను లేవనెత్తుతూ. వాటి పరిష్కారానికి కృషి చేశారు. పరిశోధన విద్యను అభ్యసిస్తూనే మరో వైపు పార్టీ కార్యకలాలు, అధిష్టాన నిర్ణాయాలను శిరసావహిస్తూ విద్యార్థుల భవితకు, వారి సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. పోస్టు గ్రాడ్యుయేషన్ విద్య పూర్తి అయ్యాక సొంత మండలం ఉమ్మడి కురవి నుంచి రేకుల తండా వాసిగా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి డా. జాటోత్ రాంచంద్రు నాయక్ నాయకత్వంలో గ్రామ గ్రామాన తిరుగుతూ, క్యాడర్ బలపర్చటంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డా. రాంచంద్రునాయక్ గారి ను బలపర్చేందుకు క్షేత్రస్థాయిలో విశేష కృషి చేశారు. ఆ సమయంలో తొలిసారిగా కురవి మండలం నుంచి పార్టీ ఓటింగ్ పెరగటంతో కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాల నుంచి మన్ననలు అందుకున్నారు.తన కృషిని పట్టుదలను గుర్తించిన పార్టీ నాయకత్వం 2019లో కురవి మండల కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయనకు అప్పగించారు. ఆ సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేసి రాష్ట్ర, జిల్లా నాయకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు అంతటితో ఆగకుండా తనపని పూర్తి చేసి మిగత మండలాలు, గ్రామాలకు చెందిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా తన భుజ స్కందాలపై వేసుకుని పార్టీ బలోపేతానికి, క్యాడర్ విస్తృత పర్చడానికి రాత్రింబవళ్లు ఎనలేని కృషి చేశారు. 15ఏళ్లుగా పార్టీకి నమ్మిన కార్యకర్తగా ఉంటూ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఇస్లావత్ సుధాకర్ ను పార్టీ గుర్తించి 2020-21లో డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు.అదే విధంగా నియోజకవర్గ సోషల్ మీడియా ఇంఛార్జిగా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ అధికార పక్షం నుంచి ఎన్ని ఒత్తిడులు వచ్చినా బెదరక సామాన్య ప్రజల సమస్యలు, రైతుల కష్టాలు, ప్రాంత అభివృద్ధి కోసం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మరియు గౌరవనీయులు డా. రాంచంద్రునాయక్ నాయకత్వంలో కలిసి పని చేశారు. రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభ అనంతరం కాంగ్రెస్ పార్టీ. రాహుల్ గాంధీ మాటలను క్షేత్ర స్థాయిలో గ్రామ గ్రామాన రైతులకు వివరిస్తూ గత ఎన్నికల నాటికి వారిలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెంచేలా మొబిలైజ్ చేయటంతో ఆయన పాత్ర ఎనలేనది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను, ప్రతి పాత్రను, ప్రతి పనిని అంకితభావంతో చేసి పార్టీ కోసం తన భవితను త్యాగం చేశారు. నియోజకవర్గంలో పార్టీ విస్తరణకు, డా. రాంచంద్రునాయక్ నాయకత్వాన్ని బలపర్చేందుకు నిరంతరం కృషి చేశారు. అనంతరం గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ భారీ విజయంలో తన వంతు భూమిక పోషించారు. అంతే కాకుండా ఎంపీ ఎన్నికల్లో సైతం ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ఎన్నికల ప్రచారంలో రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డా. రాంచంద్రునాయక్ నాయత్వంలో గౌరవనీయులు ఎంపీ బలరాం నాయక్ గెలుపునకు ప్రతి తండాలో తిరుగుతూ, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ పథకాలను, దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అవసరం గురించి వివరిస్తూ అనేక పోస్టులు చేశారు.విధేయతకు పట్టం దక్కేనా,16 ఏళ్లుగా కాంగ్రెస్ కుటుంబసభ్యుడిగా విద్యార్థి దశ నుంచి ఉంటూ తెలంగాణ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూనే యూనివర్సిటీల్లో పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తూ విద్యార్థులను మొబిలైజ్ చేశారు. పీజీ చదువుతూ పార్టీ తరపున విద్యార్థుల సమస్యల పట్ల నాటి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉన్నత విద్యను పూర్తి చేసి సొంత మండలానికి చేరుకుని కాంగ్రెస్ పార్టీ మనుగడ కొల్పోతున్న తరుణంలో యువనేతగా పగ్గాలు చేపట్టి అధిష్టానం, రాంచంద్రునాయక్ నేతృత్వంలో పని చేస్తూ నేడు నియోజకవర్గంలో పార్టీ గెలుపులో భాగస్వామ్యమైన సుధాకర్ విధేయతను అధిష్టానం గుర్తించాల్సిన అవసరం ఉంది. గిరిజన ప్రజానీకాన్ని జాగృతం చేస్తూ గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ అధిక శాతం గిరిజన రైతులను జాగృత పరిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంలో తన వంతు బాధ్యత నిర్వర్తించిన ఇస్లావత్ సుధాకర్ నాయక్ కు పార్టీ అధిష్టానం గుర్తించాలని నియోజకవర్గ నాయకులు కోరుతున్నారు.

## ఆర్ఎంపీపై కేసు నమోదు చేసిన పోలీసులు.




జనసముద్రంన్యూస్: లక్షెటిపేట: సెప్టెంబర్ 24: మండలంలోని కొత్త కొమ్ముగూడెంకు చెందిన బత్తుల మధుకర్ (25)మృతికి కారణమైన ఆర్ ఏం పీ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు మంగళవారం సాయంత్రం సీఐ అల్లం నరేందర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 18న మధుకర్ కు నీరసంగా ఉండడంతో స్థానిక ఆర్ఎంపీ బొడ్డు శ్రీనివాస్ కు తెలుపగా ఇంటికి వచ్చి మధుకర్ కు సెలైన్స్ ఎక్కించాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు అంగీకరించినట్లు తెలిపారు. సెలైన్ లో ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత వణుకు రావడంతో ఆర్ఎంపీ వద్దకు అతని సోదరుడు వెళ్లి చెప్పగా మధుకర్ పరిస్థితి సీరియస్ గా ఉందని అతడు మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లమన్నాడన్నారు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించి అక్కడి వైద్యుడు ఎంఆర్ఐ స్కాన్ చేయించాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలపడంతో ఎమ్మారై చేయించగా స్థానికంగా ఎవరితోనైనా వైద్యం చేయించారా? అని డాక్టర్ ప్రశ్నించగా అవును చేయించామని చెప్పడం జరిగిందన్నారు. దీంతో ఆ డాక్టర్ ఆర్ఎంపీ చేసిన వైద్యం వల్లనే బ్రెయిన్ ఇన్ఫెక్షన్ అయినట్లు తెలిపారన్నారు. అక్కడి నుంచి కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్‌ను సంప్రదించగా ఇన్ఫెక్షన్ సోకిందని,వెంటనే హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రికి తరలించమని చెప్పడంతో అక్కడినుండి హైదరాబాదుకు తరలించడంతో మూడు రోజులు అనంతరం చివరకు మధుకర్ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు వివరించారు. మండలంలో ఇటీవల ఆర్ ఏం పీ ల వైద్యం వలన జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఆర్ ఏం పీ లకు త్వరలోనే కౌన్సెలింగ్ నిర్వహిస్తామని సీఐ పేర్కొన్నారు. ఆర్ ఏం పీ లు ప్రథమ చికిత్సను దాటి వైద్యం చేస్తే క్రిమినల్ కేసులు తప్పవని సీ ఐ హెచ్చరించారు.

## అనుబత్తులు నికిత నివాళులు అర్పించి,

### - కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు.కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనువాస్,

జన సముద్రం (డోర్నకల్ డివిజన్)

మహబూబాబాద్ జిల్లాకురవి మండలంలో ని మోదుగులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూనియన్ సీనియర్ నాయకులు అనుబత్తుల ఉప్పయ్య గారి చిన్న కోడలు అనుబత్తుల నికిత మృతిచెందగామోదుగులగూడెం గ్రామంలో నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియపరచిన కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు.కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనువాస్, కురవి వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్త గణేష్, గ్రామ యూత్ అధ్యక్షులు అనుబత్తుల ఉపేందర్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు కొర్ని అనిల్ ,తదితరులు..




## రేపు కొల్లాపూర్ కు రాష్ట్ర మంత్రుల బృందం పర్యటన.

జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 24

పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫోకస్. ఏడాది నిలిచిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ పనులు..పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును. బి ఆర్ ఎస్ ప్రభుత్వం.2015. జూన్ 11న ప్రారంభించింది.మూడు సంవత్సరాల పూర్తి చేస్తానని చెప్పి. పాలమూరు ప్రజలను మోసం చేసింది. 55% పనులు మాత్రమే పూర్తిచేసింది.అసంపూర్తి ప్రాజెక్టును ప్రారంభించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్.2023 సెప్టెంబరు పనులు పూర్తిగా నిలిచిపోయాయి. పాలమూరు రంగారెడ్డి. ఇరిగేషన్ స్కీమ్. పి ఆర్ ఎల్ ఐ పై రేపు సుదర్శన. పాలమూరు రంగారెడ్డి సీమలో భాగమైన రిజర్వాయర్లు.1. ఉదండాపూర్.2. కరివేన3 వట్టెం.4 ఏదుల.5 నార్లాపూర్. రిజర్వాయర్లను కాంగ్రెస్ మంత్రుల బృందం పరిశీలిస్తుంది. పి ఆర్ ఎల్ ఐ. కింద. నార్లాపూర్. ఏదుల. వట్టెం. కరీ వే నా.. ఉదండాపూర్.%ళ% లక్ష్మీదేవి పల్లి. రిజర్వాయర్ నిర్మించాల్సి ఉండగా. లక్ష్మీదేవి పల్లి పూర్తిగా పక్కకు పెట్టేశారు.మిగిలిన ఐదు రిజర్వాయర్లో ఏదుల 99% పూర్తయింది.31. సెప్టెంబర్ భారీ వర్షం. పి ఆర్ ఎల్ ఐ స్కీమ్ లో భాగమైన వట్టెం రిజర్వాయర్ లోకి భారీ మొత్తంలో వరద నీరు చేరింది. దీంతో 4 పంపులు మునిగిపోయి ఐదవ పంపు సగం వరకు నీరు చేరింది. ఇది బి ఆర్ ఎస్ తప్పిదం. ముందస్తు జాగ్రత్తగా పడకపోవడం.ఈ ప్రాజెక్టులో 1000 కోట్ల వరకు నష్టం వెయ్యి కోట్ల సామాగ్రిల్లులో మునిగిపోయింది. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పాలమూరు జిల్లాలో. సీనియర్ మంత్రులు జూపల్లి కృష్ణారావు గారి సారథ్యన. పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేసి రైతులకు నిరు అందించడం లక్ష్యంగా కదులుతున్న మంత్రుల బృందం. జిల్లా మంత్రివర్యులు. శ్రీ జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో పాలమూరు రైతాంగానికి కొత్త నూతన అధ్యాయానికి శ్రీకరం.చంద్రశేఖర్ యాదవ్ చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

## తుఫాన్ లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి మేదరమట్ల వెంకటేశ్వరరావు డిమాండ్

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన తుఫాన్ లో నష్టపోయిన రైతాంగాన్ని పేదల్ని వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మునగాల మండల కేంద్రంలో సుందరయ్య భవనంలో జరిగిన మునగాల గ్రామ సిపిఎం శాఖా మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తుఫాన్ లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అన్నారు వేలాది ఎకరాలు పంట నీట మునిగి.. గ్రామాల్లో పేదలకు ఇల్లు కూలి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఎకరాకు 25 వేల చొప్పున చేయించాలని డిమాండ్ చేశారు పాలకవర్గాల తన ఎన్నికల వాగ్దానంలో అనేక పథకాలు ప్రకటించినప్పటికీ నేటికీ అమలుకు నోసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు రుణమాఫీ. రైతుబంధు. రైతు భరోసా లాంటిపథకాలు నేటికీ సక్రమంగా అమలుకు నోచుకోవటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు తుఫానులో నష్టపోయ పేదలకు పక్కా ఇండ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు గ్రామాల్లో సర్వే బృందాలు పర్యటించి రోజులు గడుస్తున్న నేటికీ నష్టపరిహారం చెల్లించకపోవడం అన్యాయమని వారు అన్నారు రైతు రుణమాఫీ పేరుతో 60 శాతం మంది రైతాంగం రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే రుణమాఫీ అమలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ యొక్క శాఖ మహాసభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి



చంద్రయ్య జిల్లా కమిటీ సభ్యులు జి ల్లేపల్లి నరసింహారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం మహిళా సంఘం నాయకురాలు ఉప్పల పిచ్చమ్మ గడ్డం ఎంకన్న కిన్నెర వెంకన్న గడ్డం వినోద్ దేవారం శ్రీనివాసరెడ్డి రణబోతు శ్రీనివాస్ రెడ్డి లంజపల్లి వెంకయ్య ఇటుకాల వెంకయ్య లంజపల్లి వెంకయ్య గోపాలం తదితరులు పాల్గొన్నారు ముందుగా ఇటీవల మృతి చెందిన అమరవీరులు సీతారాం ఏచూరి ఉప్పల కాంతారెడ్డి. గట్టు వెంకట్రామయ్య. ఎరగాని నారాయణ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు అనంతరం నూతన గ్రామ శాఖ కార్యదర్శులుగా కిన్నెర వెంకన్న. గడ్డం వినోద్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్,సెప్టెంబర్ 24:

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును తెలంగాణ భవన్ హైదరాబాద్ లో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహం పార్టీకి క్యాడర్ ను చేయాల్సిన సమాయత్తంపై మాజీ మంత్రి కేటీఆర్ తో చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే సతీష్ తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎక్కువ మంది పట్టభద్రులను ఎన్రోల్ చేయించాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న విధంగా పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించాలని పలు కీలక అంశాలను మాజీ మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం చేసినట్లు చెప్పారు.

## కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ని వెంటనే రద్దు చేయాలి

### బిళ్ళ కంటి సూర్యం ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 మహాబూబబాద్ జిల్లా లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఐఎఫ్టియు బయ్యారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగ కార్మిక వ్యతిరేక కోడ్స్ను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టాన్ని చేకూర్చుట కోసం ప్రయత్నిస్తుందని అన్నారు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తోటి కార్మికులు వారి హక్కులని కోల్పోతారని అన్నారు ఈ కోడ్స్ వలన పని గంటలు పెరిగే పరిస్థితి ఉందని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పది దినాన్ని కార్పొరేషత్తులకు అనుకూలంగా తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగానే బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదింప చేశారని అన్నారు ఈ కోడ్స్ వలన కార్మికుడు సమ్మె చేసే హక్కు కోల్పోతాడని కనీసం తన హక్కుని ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతాడని సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతాడని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కార్మిక వర్గాన్ని నట్టేట ముంచడం కోసం పూనుకున్నదని అన్నారు మన హక్కుల సాధన కోసం కార్మిక వ్యతిరేక




చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు రాబోయే కాలంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక తాటి మీదికి వచ్చి కార్మిక హక్కుల కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పూజల లచ్చయ్య బత్తుల కృష్ణ గుట్టయ్య జానీ జల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## అనుబత్తులు నికిత నివాళులు అర్పించిన కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు మండల ఉపాధ్యక్షులు బాలగానిశ్రీనువాస్.

జన సముద్రం (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని మోదుగులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుబత్తుల ఉప్పయ్య చిన్న కోడలు అనుబత్తుల నికిత మృతిచెందగా మోదుగులగూడెం గ్రామంలో నివాళులు అర్పించి, కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియపరచిన కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కురవి మండల ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు.కురవి మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనువాస్, కురవి వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటి రాములు , గ్రామ సహాయ కార్యదర్శి మాద మల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు అనుబత్తుల ఉపేందర్ , మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసాల వీరయ్య ,మాధ వెంకన్న , కోడి వెంకట్ రామ్ నర్సయ్య, అనుబత్తుల వీరేందర్, ,తదితరులు.

## బ్రిడ్జి నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన సీఎం,మంత్రి చిత్రపటాలకు పాలభిషేకం

### మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన ప్రజలు,నాయకులు

### గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు

జనసముద్రం న్యూస్ సైదాపూర్: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లె గ్రామ శివారులోని చిలుకల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి,పెర్కపల్లి నుండి వెన్కేపల్లికి బ్రిడ్జి నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు మంగళవారం పెరకపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాషవేణి రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాలాభిషేకం చేసి స్వీట్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు,ప్రజలు మాట్లాడుతూ చిలకల వాగుపై బ్రిడ్జి నిర్మాణం లేక రైతులు,ప్రజలు వర్షాకాలంలో ఇతర గ్రామాలకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే రెండు బ్రిడ్జిల నిర్మాణం కోసం 6కోట్ల 94లక్షలు మంజూరు చేశారని మంత్రి పొన్నంకు రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామాల అభివృద్దే లక్ష్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



దొంత సుధాకర్,జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్,గుండారపు శ్రీనివాస్,డాక్టర్ పోతరాజు శ్రీనివాస్, కానుగంటి బిక్షపతి, తిరుమల్, జంపయ్య, శ్రీనివాస్, తిప్పని కనకయ్య, చిమ్మని మల్లేష్, శంకర్, మరుపాక రాజు, అంబాల ప్రేమ్ కుమార్,గుండవేని లక్ష్మణ్, పెద్ది తిరుపతి, రవీందర్,వెంకటయ్య, ప్రవీణ్,రాజమౌళి,చింతం వెంకటయ్య, కచ్చు రవి, పోత రాజు సుధాకర్,బిక్షపతి, తిప్పని శ్రీనివాస్, ఎండి సర్దార్, లింగయ్య, లచ్చయ్య, పిల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మహాబూబబాద్ జిల్లా బయ్యారం మండలంలో ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 బయ్యారం మండలం కోటగడ గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశ అనుసారం కోటగడ్డ గ్రామంలో ఎల్లబోయిన లింగస్వామి కిగత సంవత్సరం అనారోగ్యం కారణంగా హాస్పిటల్ ఖర్చుల అవటం వల్ల పెద్ద మనసుతో గ్రామ పెద్దల సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 35000 చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతన మధుసూదన్ రావు నల్లబెల్లి శ్రీనివాస్ తెల్లం సీతారాములు సురబాక నరసింహారావు పూణెం రమేష్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మతోన్మాద పాసిష్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం:

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 మహబూబాబాద్ పట్టణ పరిధిలో మతోన్మాద పాసిష్టు శక్తుల నుండి దేశాన్ని కాపాడుకుందాం అని బ్రాహ్మణీయ హిందూ పాసిష్టు కూలో న్మాద దాడులకు హత్య లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎమ్మెల్యే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు జ్యోతిరావు బాపూ లే స్థాపించిన సత్య శోధక్ 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల వారోత్సవం లో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని జ్యోతిరావు బాపూ లే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కామ్రేడ్ మండలం వెంకన్న మాట్లాడుతూ భారతదేశంలో నిచ్చెన మెట్ల లాగా ఉన్న కుల వ్యవస్థను వ్యతిరేకంగా సతీసహగమనం వ్యతిరేకంగా స్త్రీలకు విద్యను అందించాలని తన లక్ష్యంతో సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పించి చైతన్య పరచడం కోసం సత్య శోధక అనే సంస్థను ఏర్పాటు చేసి కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను పూలే ముందుకు తీసుకొచ్చి అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నేడు మనదేశం లోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కులం పేరుతో మతం పేరుతో ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీల పై దాడులు హత్యలు వారికి అండగా ఉన్న రచయితలు విలేకరులు మేధావుల పై హత్యలు దాడులు తినే తిండి పై ఆంక్షలు ఇలాంటి అనేక సమస్యలపై ప్రశ్నించే వాళ్లను అర్బన్ నక్సల్స్ పేరుతో కేసులు పెట్టి జైల్లో నిర్బంధించడం లాంటి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే స్థాపించిన సత్య శోధక్ స్పూర్తితో హిందూ మతోన్మాద దాడులకు




వ్యతిరేకంగా కులోన్మాదా నికి వ్యతిరేకంగా కుల నిర్మూలనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగన్న డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య పర్వత కోటేష్ ఎండి జబ్బర్ పట్టణ నాయకులు తెలబోయిన కృష్ణ కుక్కమూడి యాకయ్య నూకల మురళి ఎండి కవిత కళ్యాణి అల్లి ఆకాంరం కందుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షునికి రాష్ట్ర అధ్యక్షులు,గోపా డివిజన్ అధ్యక్షులు పరామర్శ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24

మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న గౌడ్ తండ్రి యమగాని జానయ్య ఇటీవల హఠాన్మరణం చెందగా జానయ్య దశదిన కర్మకు కేజీ కేఎస్ అధ్యక్షులు ఎం.వి.రమణ, సిపిఎం నాయకులు సాధుల శ్రీనివాస్, గోపా డివిజన్ అధ్యక్షులు, చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి, జానయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు..ఆ దేవుని సన్నిధిలో జానయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు...ఈ కార్యక్రమంలో గుణ గంటి మోహన్,గౌని వెంకన్న, చిత్తలూరి శ్రీనివాస్, మోడం వెంకటేశ్వర్లు, నరేటి కొమురయ్య, రేసు వెంకటేశ్వర్లు,నరేటి సత్యం,పానుగంటి ప్రభాకర్, నరేటి సత్యం, సురేందర్ గౌడ్, గండి వీరేందర్ గౌడ్ మరియు జిల్లా, మండల వివిధ సంఘ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో రోడ్డు గుంతలు పూడ్చిన మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు

### గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండలం లో ప్రధాన రోడ్డు గుంతల మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారగా పోలీసు వారి సహకారంతో శ్రమ దానం చేసి మంగళవారం లోతైన గుంతలను పూడ్చి ఇబ్బందులు తొలగించారు. దాదాపు రోడ్డు మీద ఉన్న మొత్తం లోతైన గుంతలు, వర్షానికి నీరు చేరి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. పరిస్థితులను గమనించిన గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, గంగారం ఎస్సై రవికుమార్ సహకారంతో జెసిపి మరియు ట్రాక్టర్ లతో మొరం పోయించి స్వయంగా శ్రమదానం చేసి గుంతలు పూడ్చి చదును చేశారు. మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్ల తన ఉదార స్వభావంతో స్పందించి తను సొంత డబ్బులతో అప్పటికప్పుడు మొరం తెప్పించి వర్షాలకు, నీటి నిలువలకు ఎలాంటి తావు లేకుండా, రోడ్డు బాగుండేలా గుంతలు పూడ్చి మొరం పోసి లేవలింగ్ చేయించారు. మండల అధ్యక్షుడై ప్రజల బాగోగులను కోరుకునే వ్యక్తిగా మరియు పోలీసుల శ్రమ దానం %-% వారి సేవా భావం చూసి మండల వాసులు, వాహన దారులు, బాటసారులు జాడి వెంకటేశ్వర్లు, పోలీసులను ఎంతగానో మెచ్చుకున్నారు. శబ్బాష్ పోలీస్ అంటూ కొనియాడారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి



వెంకటేశ్వర్లు, గంగారం ఎస్సై రవి కుమార్ మరియు పోలీస్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు,

# పిడుగు పాటుకు వ్యక్తి మృతి



హుజురాబాద్/ సెప్టెంబర్ 24(జనసముద్రం):

మండలం లోని పోతిరెడ్డి పేట గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు ఓ పశువుల కాపరి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన కంకణాల కృష్ణకుమార్ (30) బుధవారం ఉదయం తనకు ఉన్న పశువులను మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్లగా మధ్యాహ్నం ఉరుములు పిడుగులతో కూడిన వాన పడగా అదే సమయంలో ఓ పిడుగు కృష్ణకుమార్ వద్ద పడింది.దీంతో ఆయన తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పశువులు మేత మేసి సాయంత్రం ఇంటికి వెళ్ళగా అతని భార్య మౌనిక తండ్రి కంకణాల సమ్మయ్య కృష్ణ కుమార్ సెల్ ఫోన్ కు ఫోన్ చేయగా పనిచేయకపోవడంతో పశువులను తీసుకువెళ్లిన చోటును వెతుక్కుంటూ వెళ్లారు. అక్కడ కృష్ణకుమార్ పిడుగుపాటుతో కాలిన గాయాలతో మృతి చెంది ఉండడం కనిపించడంతో ఒక్కసారిగా గుండెలవిసేలా రోదించారు.మృతుని తండ్రి సమ్మయ్య గ్రామంలో సుంకరిగా పని చస్తుండగా, మృతుడికి భార్య మౌనికతో పాటు ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు.ఈ విషయం గ్రామస్తులు పోలీసులకు,రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణకుమార్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.



# ముత్తూట్ పిన్ కార్స్ 14వ వార్షికోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 జిల్లా కేంద్రం లోని స్థానిక బస్సు డిపో ఎదురుగా ముత్తూట్ ఫిన్ కార్స్ 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగ మొదటగా ముత్తూట్ ఫిన్ కార్స్ ఏరియా రీజనల్ మేనేజర్ వల్లపు రామ్మూర్తి కస్టమర్లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఆ తదనంతరం ప్రారంభించిన మొదటి రోజే మొదటి వచ్చిన మొదటి కస్టమర్ ను స్వాగతించుకొని అతనికి శాలువాతో సత్కరించి గౌరవంగా సాగన పీ మహబూబాబాద్ ముత్తూట్ పిన్ కార్స్ బ్రాంచ్ మేనేజర్ బొల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ మా ముత్తూట్ పిన్ కార్స్ సేవలు ప్రతి గ్రామ గ్రామానికి తీసుకెళ్తామని ప్రతి ఒక్క కస్టమర్లను అన్ని రకాలైన సేవలందిస్తూ మేము కాపాడుకుంటామని,బ్రాంచ్ కి వస్తున్నటువంటి కస్టమర్లకు మంచి సర్వీసు అందిస్తామని ఈ ముత్తూట్ పెయింట్ కే కార్స్ లో గోల్డ్ లోన్లు,ద్విచక్ర వాహన లోన్లు, ఫిక్స్ డిపాజిట్ లాంటి ఎన్నో రకాలైన సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ బ్రాంచ్ కి వచ్చిన ప్రతి కస్టమర్ ను కు తప్పకుండా వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా కాపాడుకుంటామని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏరియా రీజినల్ మేనేజర్ వల్ల రాముర్తి బ్రాంచ్ మేనేజర్ బొల్లు శ్రీనివాస్, రాజేష్, దస్తగిరి, ఆపరేటర్లు ముత్తూట్ ఫిన్ కార్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## వన మహోత్సవంలో ప్రతి ఇంటికి ముక్కలు నాటాలి.. చైర్మన్

జన సముద్రం జిల్లా ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణంలోని స్థానిక 5, 6, 7 మరియు 18వ వార్డుల యందు ఇంటింటికి పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలను (దానిమ్మ, ఉసిరి, మందార, జామ, నిమ్మ, మల్లెపువ్వు మరియు ఇతరతర చెట్లుచైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టీ వేంకటేశ్వర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేయబడుతాయని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇట్టి మొక్కలను నాటి మరియు వాటి యొక్క సంరక్షణ బాధ్యతలు చూసుకోవాల్సిందిగా కోరుతూ, అందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కొరకై కంకణ బదులు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీ ఆబోతుల కిరణ్ కుమార్ తుమ్మల అనురాధ పాండు , వార్డు అధికారులు, పురపాలక అధికారులు, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్ చెరువును పరిరక్షించాలని హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు.

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 24:



మౌలాలి డివిజన్ పరిధిలోని సాహెబ్ చెరువును పరిరక్షించాలని సామాజిక కార్యకర్త మీర్ హుస్సేన్ అలీ హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేసి వినతి పత్రాన్ని అందజేశారు.మౌలాలి డివిజన్ పరిధిలోని మౌలాలి గుట్ట కింద సర్వే నంబర్ 425లో విలేజ్ మ్యాప్ ప్రకారం సాహెబ్ చెరువు ఉంది. కొందరు ఆక్రమణదారులు చెరువును పూడ్చి వేసి కబ్జా చేస్తున్నారని పలుమార్లు కలెక్టర్,ఆర్డిఓ,తహసిల్దార్,మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతో లోకాయుక్తలో ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతోపాటు సాహెబ్ చెరువును పరిరక్షించాలని అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు పత్రాలు,చెరువు విలేజ్ మ్యాప్ తదితర ధ్రువ పత్రాలను అందజేశామని తెలిపారు.



## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఎక్కువ సీట్లు కేటాయించాలి:- పోతు విజయశంకర్

జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24

స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఎక్కువ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ సీట్లు కేటాయించాలని మంచిర్యాల జిల్లా మహిళ ఐద్వా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆమె మాట్లాడుతూ పరిష్కరించి అభివృద్ధి చేసే శక్తి మహిళలకు ఎక్కువగా ఉంటుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ సీట్లను మహిళలకు కేటాయించాలన్నారు. ఎన్నికలలో మహిళలు కూడా ఎక్కువగా పోటీ చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఐద్వా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# "ఇది మంచి ప్రభుత్వం"... అనంతరాజుపేట పంచాయతీలో, వందల సంఖ్యలో అర్జీలు సేకరణ

### "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొని, ప్రజలు అర్జీలను పరిశీలించిన ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ,ముక్కా సాయి వికాస్ రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్

### మంగంపేట APMDC ఉద్యోగాల అవకాశాలు మన నియోజకవర్గ యువతకే అవకాశం కల్పిస్తాం , ముక్కా రూపానంద రెడ్డి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ సెప్టెంబర్ 24 జన సముద్రం న్యూస్

అన్నమయ్య రైల్వే కోడూరు నియోజకవర్గంలోని , అనంత రాజుపేట గ్రామపంచాయతీ నందు... "ఇది మంచి ప్రభుత్వం"... కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు ప్రజల సమస్యలు విని పరిష్కరించేందుకు ప్రజా వేదికగా దోహదపడుతుందని తెలిపిన రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి వారి తనయుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,అనంతరం ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి, పలు సమస్యలు విని అక్కడక్కడే పరిష్కరించడం జరిగింది, అనం తరం ఇన్చార్జి గారిని, ఎమ్మెల్యే గారిని సన్మానించిన గ్రామ ప్రజలు, ఇంచార్జ్ ముక్కారూ పానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ఆంధ్రారాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 100రోజుల సువర్ణ పాలన పూర్తి అయ్యిందని. తీవ్ర ఆర్థిక సమస్యలు వున్నాకూటమి ప్రభుత్వం చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల మన్ననలను పొందే విధంగా పని చేయడం చంద్రబాబు గారి నిబద్ధతకు నిదర్శనం అన్నారు,నిరుద్యోగ యువతకు మెగా డియేస్సి, ఒకేరోజు 65.18లక్షల మందికి పింఛన్ పంపిణి, ఒకటో తారీకునే ఉద్యోగులకు జీతాలు, పేదల ఆకలి తీర్చడానికి 5 రూపాయలకే అన్న క్యాంటీన్ ల ద్వారా భోజనం అందించడం, రైతుల భూములను వారికే ఇవ్వడం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు లాంటి కార్యక్రమాల అమలు చేయడం ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. దేశంలో అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ మారడం సువర్ణ పాలనకు నిదర్శనం, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. విజయవాడలో వచ్చిన వరదల్లో అహర్నిశలు రాత్రి పగలు పర్యవేక్షించి ప్రజల్లో ఉన్న ముఖ్యమంత్రి గారు ఆదర్శంగా నిలిచారని అన్నారు... ఈ



కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు కోసమే పొలం పిలుస్తోంది: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

### పొలం పిలుస్తుంది పోస్టర్ లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కారంపూడి. జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24.రైతుప్రయోజనాల కోసమే ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.మంగళవారం కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామ శివారులో చిరుమామిళ్ల సుబ్బయ్య పొలంలో.. "పొలం పిలుస్తుంది" పోస్టర్లను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పొలం పిలుస్తోంది" కార్యక్రమం రైతులకు ఉపయుక్తంగా ఉంటుంది. పెట్టుబడులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు తోడ్పడుతుంది. ఆధునిక సేద్యంపై ఏ విధంగా అడుగులు వేయాలో తెలుస్తుంది. వ్యవసాయ అనుబంధశాఖ అధికారులంతా ఇందులో పాల్గొంటారు. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉన్నం. లక్ష్మీనారాయణ, పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, చప్పిడి రాము, గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేని శీను, జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు, కేసనపల్లి. కృష్ణ బాబు, మునుగోడు సత్యం, నీళ్ల అంజయ్య, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, కొండపల్లి. అప్పారావు, చిరుమవీళ్ళ.



శ్రీను, బొల్లినేని హరికృష్ణ, పంగులూరి. లక్ష్మయ్య, కిలారి పవన్, వట్టికొండ పెద్దబ్బాయి, చిరుమామిళ్ల రామ లక్ష్మయ్య, ఎంపీడీఓ గంట శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ ఏఓ యలమందరెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి, మరియు మండల అగ్రికల్చర్ అధికారులు, కూటమి నేతలు, పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే జూలకంటి

జన సముద్రం న్యూస్, సెప్టెంబర్ 24, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి విచ్చేశారు. అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేస్తూ ముటుకూరు గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలోని ప్రజలందరికీ పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేస్తూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహించడం మంచి విషయమని తెలియజేశారు. అలాగే ముటుకూరు గ్రామం అంటే మొదటి నుంచి మంచి పేరు ప్రఖ్యాతులు గల గ్రామం అని పలనాడు ప్రాంతంలో ముటుకూరు గ్రామానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని వ్యవసాయ రంగంలోనూ, రాజకీయ రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించుకున్న గ్రామమని ఎదుటివారిని ఎంతో గౌరవంతోను, ప్రేమతోనూ పలకరిస్తారని ,మానవతా విలువలు కలిగిన వ్యక్తులు అని గ్రామంలోని ప్రతి ఒక్కరు సోదర భావంతో జీవిస్తారని ఆయన అన్నారు. అలాగే గ్రామంలోని ప్రజలందరూ తమ ఇంట్లోనూ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుంటూ అనారోగ్యా బారి నుండి దూరంగా ఉంటూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని ఆనందకరమైన జీవితాన్ని జీవిస్తూ దుర్గి మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు. అలాగే సైడ్ కాల్వలోని మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కాలవలోని పూడికలను తీయిస్తూ బ్లీచింగ్ చల్లిస్తూ ఆరోగ్య నియమాలను గ్రామస్తులకు వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంచాలని ఆయన అన్నారు. అలాగే గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ఈ




కార్యక్రమంలో ఎంపీపీ సునీత సాయి శంకర్, జనసేన దుర్గి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, ముటుకూరు గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య , లింగా రమేష్ , ఎంపీడీవో గుప్త, ఏఓ శివ ప్రసాద్, పంచాయతీ సెక్రటరీలు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ బి. బెంజిమెన్, పిస్. శంకర్రావు, సచివాలయ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పామిడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు, "రాష్ట్ర క్రీడా స్థాయి పోటీలకు" ఎంపిక

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 ( పామిడి )

అనంతపురం జిల్లా పామిడి పట్టణం లో ఉన్నటువంటి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులు, రాష్ట్ర స్థాయికి ఎంపికైన అయినందున పామిడి ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చదువు తో పాటు ఆటలలో కూడా ముందుండాలని విద్యార్థులకు, ప్రోత్సహించడంతో, పాఠశాల విద్యార్థులు ,జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ లో ప్రతిభ కనబరిచి ఈ నెల 21 నుండి 22 వరకు విజయవాడ లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 68 వ అంతర్ జిల్లాల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ అండర్ 19 ఇయర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ లో పాల్గొని గర్ల్స్ జట్టు 4వ స్థానం లో నిలిచింది, అనంతపురము జట్టులో 8 మంది పామిడి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం తో ప్రిన్సిపాల్ వై. అరుణ, పి డి. నరేష్, తోటి ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, అందరు కలిసి ఎంపికయిన విద్యర్థులకు ,అభినందనలు తెలిపారు.





## మద్దిరేవులలో పౌష్టికహార మాసోత్సవం

లక్కిరెడ్డిపల్లె రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24

లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు, మద్దిరేవుల సెక్టర్, యమ్ రెడ్డివారిపల్లె అంగన్వాడి స్కూల్ నందు పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది సిడిపిఓ పద్మావతమ్మ ఆదేశాల మేరకు సూపర్వైజర్ తులశమ్మ ఆధ్వర్యంలో ఊళ్లో ఉన్నటువంటి మహిళలు , బాలింతలు గర్భిణీలు పిల్లల ను ఉద్దేశించి హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ మనీ గారు మాట్లాడుతూ పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన రక్తహీనత బారిన పడకుండా ఉండొచ్చని, ఆకుకూరలు,కారగాయలు ఆపరాలు, చిరుధాన్యాలు, పాలు గుడ్లు వంటివి ఆహారంలో ఎక్కువగా తీసుకుంటే శరీర దృఢత్వం తో పాటు పోషకాహార లోపం నుండి వచ్చే వ్యాధుల నుండి రక్షించుకోవచ్చని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సురేందర్ రెడ్డి, దానం, సరళ దేవి, విజయ కుమారి, దీప్తి ఆశ వర్కర్ కళావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ తులసమ్మ, వర్కర్లు రుక్మిణి, శిరీష, లక్ష్మీదేవి, సుభాషిని, నాగవేణి, లక్ష్మీ ప్రసన్న, పవన్ కుమారి, రెడ్డి సుధా, పిల్లలు, ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 25 సెప్టెంబర్,2024

# నివాళ్లుఅర్పించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జతేంద్ర గౌడ్



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 ( పామిడి ) గుంతకల్లు నియోజకవర్గం, తెలుగు యువత అధ్యక్షులు, బి కే. మధు రాయల్ నాన్న అనారోగ్యం తో మరణించడం జరిగింది. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతికకయానికి నివాళులర్పించారు. ఆయన ఆకాల మరణం టీడీపీ పార్టీ కి తీరని లోటని అన్నారు.

ఆయన పవిత్రమైన ఆత్మకు, శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాని తెలియజేస్తు,కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో టి డి పి సీనియర్ కార్యకర్తలు, అనిల్ గౌడ్, కేశప్ప, శివప్ప, పామిడి ఖలీల్ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో నివాళులర్పించారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం





లక్కిరెడ్డిపల్లి రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24
అన్నమయ్య జిల్లా లక్కీరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం రైతు సేవ కేంద్రం లక్కీరెడ్డిపల్లి మండలం అగ్రికల్చర్ఆఫీసర్(AO) రమేష్ బాబు ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం అధికారి వీరవల్లి నాగరాజు మరియు ఇతర వ్యవసాయ సిబ్బంది మరియు పకృతి వ్యవసాయం సిబ్బందిపొలంలో కెమికల్స్ రసాయనాలు వాడకూడదని అలాగే ఘన జీవామృతం తయారైన చేసి చూపించడం జరిగినది దీనివల్ల నేల సారవంతం అవుతుంది. పంటలు బాగా పండుతాయి, పంటలను చీడ పీడల నుండి రక్షిస్తుంది పంట దిగుబడి పెరుగుతుంది అని

ఈ కార్యక్రమంలో రైతులకు అనేక సూచనలు ఇవ్వడం జరిగినది

ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు కొండూరు వెంకటరామరాజు, సోడి వెంకటేశ్వర గురుస్వామి, ప్రతాప్ రెడ్డి, చిల్లసుధాకర, ,అదిమూలం రెడ్డి శేఖర్, దండే వెంకటేష్, దండే రామచంద్ర, గ్రామ నాయకులను సన్మానించడం జరిగినది. మరియు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు

# మాచర్ల పట్టణంలో 13వ వార్డులో మంచి ప్రభుత్వం కార్యక్రమం



జనసముద్రం న్యూస్ మాచర్ల. సెప్టెంబర్ 24. మంగళవారం రోజు మాచర్ల పట్టణంలో 13 వార్డులో గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు, ప్రియతమనేత మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు, మంగళవారం రోజు మాచర్ల పట్టణం 13 వార్డులో ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వంలి అని కార్యక్రమం లో , భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచడం జరిగినది,ఈ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన వివిధ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, దేవల సాదా, ప్రసాదు, శివాంజనేయులు కేశవ,నిఖిల్,నవీన్,లక్ష్మయ్యరవి, తురకాసాంబ,తెలుగుదేశంపార్టీ,జనసేన,బిజెపికార్యకర్తలు, మరియు సచివాలయం సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

# జిల్లా స్థాయిలో ఎంపికైన సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి అశ్విని



జనసముద్రం న్యూస్ కారంపూడి సెప్టెంబర్ 24. మాచర్ల నియోజకవర్గంలో సంబంధించిన ఆటల పోటీలు కారంపూడి మండలంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం నిర్వహించారు. అందులో భాగంగా అండర్ 14, అండర్ 17 ల బాలికల విభాగం నందు సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆర్. అశ్విని జిల్లా స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ అనిల్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా స్కూల్ కూ చెందిన విద్యార్థి జిల్లా స్థాయికి ఎంపిక అవడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ బినోమా , పిటి మాస్టర్ నేనావత్ శివ కృష్ణ, మరియు స్కూల్ టీచర్లు సిబ్బందిఆవిద్యార్థికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# 5వ వార్డు చెన్నకేశవ నగర్ కాలనీ లో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24,
పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.
మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు... ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా..... ఈ 100 రోజుల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, సాధించిన విజయాలను "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం ద్వారా మాచర్ల పట్టణంలోని ఐదో వార్డ్ చెన్నకేశవ కాలనీ నందు ఇంటింటికి తిరిగి కాలనీ వాసులకు వివరించి, కరపత్రాలను అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్ల రాములు, జగన్నాథం రమేష్ , ఆలేటి దాసు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపి పార్టీ నాయకులు,కార్యకర్తలు,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటి నియోజకవర్గం రాబోయే ఐదు సంవత్సరాలలో ఆదర్శంగా అభివృద్ధి

- **అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు**
- **మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు**
- **భూ సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం**
- **రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



జనసముద్రం, గాలివీడు, సెప్టెంబర్ 24
రాయచోటి నియోజకవర్గాన్ని రాబోయే ఐదు సంవత్సరాలలో ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మండలం, గోపనపల్లె గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.....ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి "ఇదిమంచిప్రభుత్వం"అనిపించుకోవడం జరిగిందన్నారు. దీంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్నిపండుగవాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## జగన్ కాలనీ పట్టాలు మాకొద్దు అంటూ తిరిగి ఎమ్మార్వోకు అందజేసిన మహిళలు





గోకవరం. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24. జగన్ ప్రభుత్వ అసమర్ధ పాలనలో ఆర్థిక వ్యవస్థ అధ్వానంగా మార్చిన కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం గ్రామసభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కోరుకొండ డి.ఎస్.పి కదలి వెంకటేశ్వరరావు పుష్పగుచ్చింతో స్వాగతం పలికారు. అనంతరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. గ్రామంలో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు.జగన్ కాలనీ ఇళ్ల పట్టాలు 187 అందించగా 157 మంది నివాసయోగ్యంగా లేని ఇల్లా పట్టాలు మాకొద్దు అంటూ తిరిగి ఎమ్మార్వోకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోందని తెలిపారు. కృష్ణుని పాలెం గ్రామంలో నిరుపయోగమైన ఇళ్ల స్థలాలు ఇచ్చారని వాటిని ఈ రోజు తిరిగి ఇచ్చేసారని మా ప్రభుత్వం లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి నాలుగు లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ ఇవ్వడంతో పాటు గత టిడిపి గత వైసిపి ప్రభుత్వములోను రావలసిన హౌసింగ్ లోన్ బకాయిలుకావాలి త్వరలోనే అందిస్తామని అన్నారు. రాష్ట్రంలోఅన్నివ్యవస్థలుసక్రమంగాపనిచేస్తున్నాయని, ప్రజలకుమెరుగైనసేవలు అందించడంలో ప్రభుత్వం ముందుందని చెప్పారు. పెన్షన్ పెంపు వల్ల ప్రజలకు మేలుజరుగుతుందన్నారు. అన్నాక్యాంటీన్ ద్వారా పేదలకునాణ్యమైన ఆహారం అయిదు రూపాయలకు అందుతోందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ పై మొదటి సంతకం చేశామని అది కూటమి ప్రభుత్వం ఘనత అని తెలిపారు. కృష్ణుని పాలెం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ సచివాలయ సిబ్బందితో ఒకటో తారీఖున అందించాలని సూపర్ సిక్స్ పథకాలన్నీ సంక్రాంతి లోపులో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవీఎంసీ కమీషనర్ కు విష్ణు కుమార్ రాజు సమక్షంలో వినతి పత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు

- **48వ వార్డులో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కమీషనర్ ను కోరిన గంకల**
- **వార్డులో పర్యటన చేసి రోడ్లు,కాలువలు,రిటైనింగ్ వాల్,మెట్లు,రైలింగ్ నిర్మాణం చేపట్టాలని అభ్యర్దన**
- **కొండవాలు ప్రాంత అభివృద్ధికి సహకరించాలని శాసన సభ్యులు సమక్షంలో జీవీఎంసీ కమీషనర్ ను కోరిన గంకల కవిత అప్పారావు**



జనసముద్రం న్యూస్, కంచరపాలెం,సెప్టెంబర్24, విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు,ఆంధ్రప్రదేశ్ శాసన సభ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ పెన్మత్స విష్ణు కుమార్ రాజుతో కలిసి ఆయన సమక్షంలో జీవీఎంసీ కమీషనర్ సంపత్ కుమార్ కు జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మంగళవారం నాడు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి పలు దీర్ఘ కాళిక సమస్యలు పరిష్కారం చూపి వార్డు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల సమస్యలు పరిష్కారం చేసేందుకు గుడ్ మార్నింగ్ గంకల అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రతి రోజు వార్డులో పర్యటన చేస్తూ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారుల వద్దకు,నాయకుల వద్దకు తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారం చూపడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పెన్మత్స విష్ణు కుమార్ రాజు సమక్షంలో జీవీఎంసీ కమీషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని వార్డులో శివలింగ పురం,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టి ప్రజలకు రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని,కొండ ప్రాంతంలో సరిపడ పారిశుధ్య సిబ్బంది లేకపోవడం,పారిశుధ్య పనిముట్లు లేకపోవడం వలన పారిశుధ్య సమస్య ఏర్పడుతుందని పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని,జై భారత్ నగర్,శ్రీనివాస్ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం,వాటికి ఇరువైపులా కాలువలు,మెయిన్ డ్రైనేజ్ నిర్మాణం,మెట్లు నిర్మాణం,ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని,నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలని,వార్డు అభివృద్ధిలో ఇందిరా నగర్ – 2,3లో మంజూరు అయ్యిన కమ్యూనిటీ హాల్ కు టెండర్ పిలిచి వార్డు అభివృద్ధికి సహకారం అందించాలని ఇందులో భాగంగా 48వ వార్డులో పర్యటన చేసి కొండవాలు సమస్యలు పరిష్కారం చూపాలని కోరడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఈ విషయమై జీవీఎంసీ కమీషనర్ సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం విజయవంతం చేయండి



దొనకొండ సెప్టెంబర్ 24
జనసముద్రం :
స్థానిక మండలంలోని ఆరవల్లిపాడు తెల్లపాడు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివయ్య మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులను క్షేత్రస్థాయిలో రైతులతో మమేకం చేసి వారి పంటల సమస్యకి పొలములో నే పరిష్కారం చూపే విన్నుత కార్యక్రమాన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారని తెలిపారు. రైతులకు కావలసిన తైవాన్ స్ప్రేర్, ట్రాక్టర్ పరికరాలని సబ్సిడీపై అందించడానికి ప్రతిపాదనలు పంపి తెప్పించాలని అధికారులను కోరారు. వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా పిలుస్తుందని కార్యక్రమం మొదలైందని అందులో భాగంగా ప్రతి పంట ఎక్కువగా సాగు చేస్తున్న గ్రామాలలో ముందుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతివారం రెండు రోజులు రోజుకు రెండు గ్రామాలలో నిర్వహిస్తున్నామన్నారు. పత్తి పంట లో పూత మొగ్గ గూడ రాలుతుందని నివారణకి పొటాషియం నైట్రేట్ రెండు కేజీలు 250 గ్రాములని కలిపి 100 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. మైక్రో ఇరిగేషన్ అధికారి కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదు ఎకరాల లోపు రైతులకు 90 శాతం ఐదు ఎకరాల పైన ఉన్న రైతులకు 70 శాతం రాయితీపై డ్రిప్పు, సింకర్లను ఇస్తున్నట్లు తెలిపారు. కావలసిన రైతులు వివరాలను రైతు సేవా కేంద్రం లో ఇవ్వాలని తెలిపారు. ఉదయాన్నే రైతులతో కలిసి పత్తి కంది పొగాకు పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరుగ్రామాల రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు కే ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో తహసిల్దార్ ల బదిలీలు కలెక్టర్ చామకూరి శ్రీధర్



జనసముద్రం న్యూస్ ,
గాలివీడు సెప్టెంబర్ 24:
అన్నమయ్య జిల్లాలో తహశీల్దర్ ల బదిలీలు అన్నమయ్య జిల్లాలో పలువురు తహశీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీనివాసులును గాలివీడుకు, గాలివీడు తహశీల్దర్ భాగ్యలతను రాయచోటి కలెక్టరేట్ కు, కొత్తపేట తహశీల్దర్ శ్రీధర్ రావును ఓబులువారిపల్లి కు , ఓబులివారిపల్లి పీర్ మున్నీని రాజంపేటకు, రాజంపేట మహబూబ్ చాంద్ ను కోడూరుకు,రవిని అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ సూపెరిడెంట్ గా బదిలీ చేశారు.

# మా ఐదేళ్ల పాలనలో వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం : ఎమ్మెల్యే జీవి



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24,
పల్నాడు జిల్లా, వినుకొండ.
పల్నాటి ప్రజల 70సం.ల కల వరికెపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం ను ఐదేళ్ల లో పూర్తి చేస్తామని, దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజినేయులు అన్నారు. మండల కేంద్రమైన బొల్లాపల్లి గ్రామంలో నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆంజినేయులు మాట్లాడుతూ... మండలంలోని నిరుద్యోగ యువకులకు, కార్మికులకు ఉద్యోగం, ఉపాధి కల్పన కోసం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. బండ్లమోటు మైనింగ్ ను పునఃప్రారంభించి ఉద్యోగాలు కల్పిస్తామని ఎమ్మెల్యే జీవి ఆంజినేయులు తెలియజేశారు.

# విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



జనసముద్రం న్యూస్,జ్ఞానపురం,
విశాఖపట్నం,సెప్టెంబర్24
విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్స్ మహిళా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఈరోజు ఎన్ఎస్–ఎస్ దినోత్సవాన్ని "నేను కాదు, నువ్వు" అనే నినాదంతో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా 'మానవతా సేవ, ఆరోగ్యకరమైన జీవనశైలి'పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి పట్ల విద్యార్థులు శ్రద్ధ చూపాలని సూచించారు. తోటి మానవుల పట్ల సానుభూతి, సౌభ్రాతృత్వం కనబరిచి చిత్తశుద్ధితో జీవించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థి పరిషత్, మాధవబాగ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఆసుపత్రి అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులందరికీ ఉచిత వైద్య పరీక్షలు మరియు ఇసిజి అందించబడింది. ఆయుర్వేద వైద్య విధానం ద్వారా జీవనశైలి రుగ్మతలను తిప్పికొట్టేందుకు ఈ ఆసుపత్రి పనిచేస్తుందని నిర్వాహకులు తెలియచేశారు.

# చెస్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన పద్మావతి పాఠశాల విద్యార్థులు

## ఎస్ జి ఎఫ్ అందరు 14 విభాగంలో జిల్లా చెస్ లో స్థాయికి ఎంపిక

చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 24
అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలులో పద్మావతి పాఠశాలకు ప్రత్యేకత ఉంది చదువు లోనే కాకుండావిద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఆటల పోటీలలో ప్రతిభను విద్యార్థులలో గుర్తించి వారికి తర్ఫీదునిచ్చి ఆ రంగంలో కూడా అద్భుత ప్రతిభ కనబరిస్తూ తనదైన శైలిలో ప్రత్యేక విశిష్టతను సంతరించుకుంటూ మండలానికి కూడా మంచి పేరు తేవడంలో పద్మావతి పాఠశాల యాజమాన్యం అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కృషి అనితరసాధ్యమనిమండల ప్రజలు అభిలాషిస్తున్నారు అక్కడ పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు ఎవరికైతే ఆటల పట్ల అభిరుచి ఉంటుందో వారిని గుర్తించి ప్రోత్సహించడం అందుకు తగ్గట్టుగా తరిఫీది ఇవ్వడం జరగడం వలన ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో అండర్ 14 విభాగంలోనేడు మండల స్థాయి నుండి తాలూకా స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల నుండి జిల్లా ఎంపికై నా విద్యార్థులు వివిఎన్ సాయి కౌశిక్ ఎస్ సుపియ ఏ చరిత పాఠశాల యొక్క ప్రతిభను జిల్లా స్థాయికి





తీసుకువెళ్లారు ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు మరియు పాఠశాల డైరెక్టర్ లతా లావణ్య ప్రత్యేకంగా అభినందించారు వ్యాయామ ఉపాధ్యాయుల కృషిని కూడా వారు కొనియాడారు అత్యాధునిక సదుపాయాలు మంచి నడవడిక నైతిక విలువలు నేర్పడం గొప్ప గొప్ప దేశ స్వతంత్ర సమరయోధుల గురించి ఎక్కువగా తెలియజేయడం సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలపడం మొక్కల పెంపకం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ విద్యార్థులు దగ్గర అక్కడ మొక్కలు నాటించడం అన్నీ కూడా పద్మావతి పాఠశాలలో జరుగుతూ ఉండడం శుభ పరిణామం డైరెక్టర్ లతా లావణ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చేరిన విద్యార్థి చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ హార్డ్ వర్క్ గురించి ప్రత్యేకంగా తెలియజేస్తామని పెద్దలను గౌరవించే విధానం కూడా నేర్పుతామని అన్నారు కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొనడం జరిగింది

# దొనకొండ నూతన విద్యుత్ లైన్ మెన్




దొనకొండ సెప్టెంబర్ 24 జనసముద్రం:
టౌన్ నూతన విద్యుత్ లైన్ మెన్. గిల్లి రామకృష్ణ నియమితులయ్యారు ఇతను అసిస్టెంట్ లైన్ మెన్ గా కొచ్చర్లకోట నందు విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ మీద దొనకొండ టౌన్ లైన్మెన్ గా బదిలీ అయ్యారు. ప్రస్తుతం దొనకొండ టౌన్ విద్యుత్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న టి, రాజ్ కుమార్. రుద్ర సముద్రం కు బదిలీపై వెళ్లారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ AE,నాగూర్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# జిల్లా స్థాయికి ఎంపికైన గుమ్మళ్ళ దొడ్డి హై స్కూల్ విద్యార్థులు



గోకవరం జనసముద్రం న్యూస్
సెప్టెంబర్ 24
స్కూల్ గేమ్స్ సెలెక్షన్ లో భాగంగా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి హై స్కూల్ ఈ క్రింది విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాబడినారని ఆపాఠశాలప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి. కె. లక్ష్మీకాంతం చైర్మన్ శ్రీ సురేష్ హమర్. పి.డి శ్రీ. ఎస్ ఎస్ వి జగదీష్. ఇతరులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలియజేశారు ది. 20. 09. 2024 తేదీన నియోజవర్గ స్థాయిలో జగ్గంపేట గవర్నమెంట్ హై స్కూల్ నందు జరిగిన ఎస్ జి ఎఫ్ సెలక్షనలో గుమ్మళ్ళ దొడ్డి హై స్కూల్ నుండి అండర్ /17 బాలికల విభాగంలోని. ఖోఖో లో ఎన్ ప్రవల్లిక. కె ధనశ్రీ మరియు అథ్లెటిక్స్ లో భాగంగా చి. జై మోహన్ సాయి వికాస్. తమ ప్రతిభను చూపించి జిల్లా స్థాయికి ఎంపిక కాబడినారు.

# చిట్వేలి లో దివ్యాంగుల ఉపకరణాల మెడికల్ అసెస్మెంట్ క్యాంప్



చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 24
అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ చిట్వేల్ పాఠశాల నందు దివ్యాంగులు ఉపకరణాల కొరకు మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించడం జరిగినది..ఈ క్యాంపుకు 180 మంది వివిధ రకాల విభిన్న ప్రతిభావంతులనుఅసెస్మెంట్చేసివీళ్ళందరికీకావలసినటువంటిఉపకరణాల ను నమోదు చేయడం జరిగింది...ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ,ఈశ్వరయ్య , మరియు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం పురుషోత్తం రెడ్డి ,డిస్ట్రిక్ట్ డిజేబుల్డ్ సూపర్డెంట్ అనిల్ , మరియు హుస్సేన్, రూపేష్, ఆశిష్ కుమార్, వరుణ్ ,సుబ్రహ్మణ్యం రెడ్డి, రాజు. మండలంలోనిప్రత్యేకఉపాధ్యాయులు . వెంకటసుబ్బయ్య, .శిరీష పాల్గొనడం జరిగింది..

# నేడు విజయవాడ కేంద్రంగా ( జై - భారత్,,జై - ఆంధ్ర) సమాచార హక్కు సంఘం రాష్ట్ర స్థాయి మీడియా సమావేశం.

## సమాచార హక్కు సంఘం ఉమ్మడి తూ. గో. జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ.



గోకవరం. జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24.
నేడు జై భారత్ - జై భారత్ సమాచార హక్కు సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి మీడియా సమావేశం విజయవాడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి జై భారత్ జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ బత్తిన రామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానికంగా గోకవరంలో మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జై భారత్ సమాచార హక్కు సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బిహెచ్ సుమిత్రానందన్ అధ్యక్షతన రాష్ట్రవ్యాప్తం గా వివిధ అంశాలపై ఈ మీడియా సమావేశం జరగనుందని ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యురాలు యలమంచిలి నందిని చౌదరి,రాష్ట్ర సలహాదారుడు తామరపు సత్యనారాయణ, రాష్ట్ర న్యాయ సలహాదారు పఠాన్ కరీముల్లా, రాష్ట్ర సలహాదారులు పెసర మిల్లి శ్యాంబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గా బత్తిన రామకృష్ణ అనే నేను ఇలా రాష్ట్ర వ్యాప్తం గా సమాచార హక్కు సంఘంలో కీలకంగా వ్యవహరిస్తున్న సభ్యులు రాష్ట్రంలో గుర్తించిన వివిధ అంశాలపై మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేస్తు జాతీయ అధ్యక్షులు బీహెచ్ సుమిత్రానందన్ పిలుపుమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనది అని అన్నారు.
ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా విజయవాడ నందిగామ, కంచికచర్ల, తిరుపతి పుట్టపర్తి, కర్నూలు, విశాఖ, విజయనగరం తదితర ప్రాంతాలలో జై భారత్ జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం నాయకులు ఈ మీడియా సమావేశంలో పాల్గొంటారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమాచారం కన్వీనర్ బత్తిన రామకృష్ణ తెలియజేశారు

# 29వ వార్డు రామాటాకీస్ లైన్ లో పిచ్చి చెట్లు, కాలువ వ్యర్థాల తొలగింపు





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24, పల్నాడు జిల్లా, మాచర్ల.
మాచర్ల టౌన్ లోని 29వ వార్డు రామ టాకీస్ లైన్ లో నూతనంగా నిర్మించిన వంతెన దగ్గర కాలువకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను, కాలువ లోని వ్యర్థాలను మంగళవారం తొలగించడం జరిగింది. దీనికి సహకరించిన వార్డు సభ్యులు, మున్సిపల్, సచివాలయం సిబ్బందికి ప్రత్యేక 29వ వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# చిట్వేలి లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 24
అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రైతు సమస్యల పరిష్కారంలో వ్యవసాయ శాఖ చిట్వేలు వారి పనితీరు పై ప్రశంసలు వర్షం కురిపిస్తున్నాయి రైతులకు అందుబాటులో ఉండటంలో వ్యవసాయ శాఖ ఎప్పుడు కూడా ముందంజలో ఉంది రైతులకు తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ స్థాయి దిగుబడిని ఎలా సాధించాలి అనే దాని పైన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ డి ఏ మరియు శాస్త్రవేత్త ప్రభాకర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి ఉద్యానవన శాఖ అధికారి పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ పోలోపల్లి మరియు మైలపల్లి రైతు సేవ కేంద్రాల అనుబంధంగా ఈ కార్యక్రమం నేడు నిర్వహించారు వ్యవసాయంలో ఆధునిక పనిముట్లు ఉపయోగించే విధానాన్ని మరియు వ్యవసాయ మెలకువలను నేర్పించడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం జరుగుతుందని అందులో ప్రతి ఒక్కరూ రైతులు పాల్గొని కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా వారు కోరారు కార్యక్రమములో వ్యవసాయ ఉద్యానవన శాఖ పశుసంవర్ధక శాఖ వ్యవసాయ శాఖ సహాయకులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ట్రైకార్ చైర్మన్ బొరగం కి రావడం పై దర్భగూడెం నాయకులు హర్షం

## దర్భగూడెం తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 24
జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది
కూటమి అధిష్టానం, సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విడుదల చేసిన నామినేటెడ్ పదవుల్లో పోలవరం నుండి టిడిపి ఇంచార్జీ గా ఉన్న బొరగం శ్రీనివాస్ కి స్థానం కల్పించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు దర్భగూడెం తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు, కొర్స దుర్గారావు ,అలవాల గంగిరెడ్డి బుడిపుటి చిరంజీవి ,పద్దం వెంకటకృష్ణ, బి.సురేష్ , తమ్మన నాగేశ్వరరావు కొప్పుల నాగయ్య, చిలక పండు, పీతల వెంకటేశ్వరరావు, కొప్పుల నాగయ్య ఇంగిర్తి వెంకటేష్, పంపన వెంకటేశ్వరరావు ,కారం సుజాత, తెలిపారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కూటమి లో భాగంగా శాసన సభ సీటుని సైతం త్యాగం చేసి నియోజక వర్గంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బొరగం శ్రీనివాస్ కి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ గా నియమించడం సంతోషం గా ఉందన్నారు.నామినేటెడ్ పదవుల్లో పోలవరం నుండి మొదటి స్థానం కల్పించడం తో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు.

# రాజంపేట నిషేధిత అటవీ ప్రాంతంలో ప్రవేశిస్తున్న 15 మంది అరెస్టు...!!

## వారు వద్ద నుండి 4 కార్లు, రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం.. ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్.. !!



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
సెప్టెంబర్ 24 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రాజంపేట పరిధిలోని సానిపాయ నిషేధిత అటవీ ప్రాంతంలోని ప్రవేశిస్తున్న 15మందిని అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారి నుంచి రంపాలు, గొడ్డళ్లు, నాలుగు కార్లు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ డి. మురళీధర్ సూచనలతో ఆర్ ఎస్ ఐ సురేష్ బాబు సుండుపల్లి నుంచి కొలిమిమిట్టా వైపు స్థానిక అటవీశాఖ అధికారులతో కలసి కూంబింగ్ చేపట్టారు. అక్కడ కొంతమంది నాలుగు కార్ల లో దిగుతూ కనిపించారు. వారిని హెక్కరించి చుట్టుముట్టగా, వారిలో కొందరు పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి 15 మందిని పట్టుకున్నారు. వారిలో నలుగురు అన్నమయ్య జిల్లాకు చెందిన వారు కాగా 11మంది తమిళనాడు వేలూరు జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. వారి నుంచి రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారు ప్రయాణించిన నాలుగు కార్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా, సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**ట్రావెలర్స్ యజమానులకు ఎస్పీ హెచ్చరిక**

ట్రావెల్స్ యజమానులు కార్లు అద్దెకు ఇచ్చేముందు విచారించి ఇవ్వాలని ఎస్పీ పీ శ్రీనివాస్ తెలిపారు. స్మగ్లింగ్ లాంటి కార్యకలాపాలకు ఉపయోగించే వారికి ఇవ్వడం వల్ల యజమానులు కూడా బాధ్యులు కావాల్సి ఉంటుందనిహెచ్చరించారు.కార్లుస్వాధీనంచేసుకుంటామ ని,అదే సమయంలో విచారణ ఎదుర్కొనాల్సి ఉంటుందని తెలిపారు.

# పదో వార్డు లోని 95 వ బూత్ లో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం



జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24,
పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.
24/09/2024 అనగా మంగళవారం పదో వార్డులోని 95వ బూత్ నందు మన ప్రియతమ నాయకులు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ సిబ్బంది ,
పీట్ల రామంజి, ఉప్పుతోళ్ళ చెన్నకేశవరావు, ఉప్పుతోళ్ళ ఆనందబాబు, తేజ, దుర్గ, శ్రీను, మూఢావత్ కోటేశ్వర నాయక్, 95వ బూత్ ఇంచార్జ్ బత్తుల భవాని శంకర్ ఇంటింటికి తిరిగి ఈ 100రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, సాధించిన విజయాలను వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు అందజేయడం జరిగింది.

# కారంపూడి భవిత స్కూల్ నందు ఘనంగా జరిగిన బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 24,
పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి.
కారంపూడి పట్టణంలోని భవిత పాఠశాల నందు మండల టిడిపి నాయకుడు, కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ , శ్రీమతి రమాదేవి ల ముద్దుల మనుమరాలు మరియు అనిల్ కుమార్ ,రమాదేవి ల పుత్రిక బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలతో కలసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ పుట్టినరోజు వేడుక సందర్భంగా పాఠశాల బాలలకు భోజనాలు ఏర్పాటు చేశారు. భవిత పాఠశాలకు ఫ్యాన్ ను కానుకగా అందించారు.
పుట్టినరోజు సందర్భంగా పాప బ్రాహ్మణి కి భవిత పాఠశాల అధ్యాపకులు గోపవరపు మల్లిఖార్జున రావు , యం.మాధవి శుభాశీస్సులు అందించారు.

# గ్రామ మంచినీటి సహాయకులకు సిబ్బందికి శిక్షణ

## బోనకల్ గ్రామపంచాయతీ సిబ్బందికి 10 లక్షల ప్రమాద బీమా




బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 24:
కలెక్టర్, ఖమ్మం ఆదేశానుసారం మిషన్ భగీరథ శాఖ వారు తేదీ 23.09.2024 నుండి 26.9.2024 వరకు ఉదయం 9:30 గంటల నుండి సాయత్రం 5.00 గంటల వరకు, మండల పరిషత్ కార్యాలయము, బోనకల్లు నందు ఎంపిడివో గారి అధ్యక్షతన 22 గ్రామ పంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులకు (ఎంపీ డబ్ల్యూ ఎస్) సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నాలుగు రోజులు
- పైప్ లైనుల మారమ్మత్తులి లు ఎలా చేయాలి,
- చేతి పంపు రిపేర్ ఎలా చేయాలి,
- గ్రామ పంచాయతీ మంచినీటి బోర్ మోటర్లు పై శిక్షణ,
- మంచినీటి ల్యాబ్ పరీక్షలపై అవగాహనా కార్యక్రమం లు అనుభవజ్ఞులై న ట్రైనర్స్ ద్వారా ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం జరుగుతుంది.

కావున ఈరోజు ఎంపిడిఓ గారి కార్యాలయం నందు త్రాగు నీటి క్వాలిటీ అవగాహన మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శాస్త్రి అధ్యకత న గౌరవనీయులైన మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, సదాశివ కుమార్, మండల ఎమ్మార్వో, శ్రీనివాస్, చంద్ర శేఖర్, సురేష్ పాలుగొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# జిహెచ్ఎంసి అధికారిక అధ్యయన పర్యటనలో భాగంగా




కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 24 మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాంతాలలో పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణ లో అవలంభిస్తున్న విధి విధానాలను డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలతారెడ్డి తో, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి, శ్రీమతి మాధవరం రోజాదేవి రంగారావు గార్లతో కలిసి పరిశీలించిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ లో స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాఫ్లీనాంగ్ లో పర్యటించడం జరిగిందని, ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాఫ్లీనాంగ్ లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధి విధానాల గురించి వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందని అదేవిధంగా మేఘాలయ, షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాంతాలలో పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణ లో అవలంభిస్తున్న విధి విధానాలను, పట్టణ అభివృద్ధి పద్ధతులు, పురపాలక సేవలపై అమలవుతున్నా ఉత్తమ పద్ధతులను సేకరించి, విజయవంతమైన పారిశుధ్య విధానాలను పరిశీలించి హైదరాబాద్ మహా నగరంలో అమలు పరిచేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

# తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో జరిగిన అపచారం ఖండిస్తూ



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 24 సనాతన ధర్మ పరిరక్షణ సమితి " వారు కె పి హెచ్ బి. కాలని మెయిన్ రోడ్ గాంధీ విగ్రహం వద్ద ఈరోజు ఉదయం 10 నుండి 12 వరకు తమ నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ వెంకటేశ్వరస్వామి పటానికి ఆవు పాలతో శుభ్రం చేశారు కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు.గోవింద గోవింద అంటూ భక్తి తో ప్రదక్షిణలు చేశారు హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన కూకట్పల్లి బిజెపి ఇన్చార్జ్ కాంతారావు ఇతర మతస్తులు ప్రమేయం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయ న్నారు.,

సంస్థ కన్వీనర్ మధు గౌడ్ మాట్లాడుతూ హిందువులలో ఐక్యత ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని చెప్పారు.తిరుపతి పాలక వర్గం లోని ఇతర మత ఉద్యోగుల ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

బిజెపి నాయకులు గురు ప్రసాద్,కల్తీ కి పాల్పడిన వారికి కఠిన శిక్ష విధించాలని అన్నారు స్థానిక బిజెపి యువ నాయకుడు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా జరగాలని కోరారు. శివ రామ కృష్ణ, గణపతి, వేణు గోపాల్, రవి, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సాధికార ప్రభుత్వ స్థాపనకు కృషి చేస్తా..

## కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 24 నూతనంగా నియమితులైన కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి మంగళవారం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎపుడు రైతుల శ్రేయస్సు కొరకు కృషి చేస్తుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. కమిటీ సభ్యులతో చర్చించి రైతు దళారీ వ్యవస్థలో తగు మార్పులు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి ఇచ్చిన ఈ సదవకాశానికి నేను ఎల్లవేళలా రుణపడి ఉంటానని, అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

# కూకట్ పల్లి నల్ల చెరువు లో హైడ్రా కూల్చివేతలు సందర్భంగా సంఘటన స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు.



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 24 అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండీ ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలను కనీస సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండ వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటిచర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకుటి కోసం పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగానీకువారి గోస తలుగుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్యనపల్లి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్ రెడ్డి, చంద్రప్రకష్ రెడ్డి నల్ల చెరువు పట్టదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి



జనసముద్రం న్యూస్, భీమారం:

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తెలంగాణలో పార్టీ అధికారం రావడం లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులువెరబెల్లి రఘునాథ్ అన్నారు మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు భారతదేశంలో మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమం దేశ భద్రత పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరే విధంగా వివిధ రంగాలలో దేశాన్ని అగ్రగామిగా ఉండే విధంగా కృషి చేస్తుంది రానున్న తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియపరుస్తూ రానున్న ఎన్నికలలో పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, భీమారం మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ జైపూర్ అధ్యక్షులు దూట రాజ్ కుమార్ నాయకులు మాడెం శ్రీనివాస్ రాజేష్ యాదవ్ అశ్విన్ రెడ్డి పాల్గొన్నారు

# జననీరాజనాల మధ్య..నందివాడ మండలంలో ఇది మంచి ప్రభుత్వం... పొలం పిలుస్తుంది

## కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వల్లభనేని బాలశౌరి... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.24.

కూటమి ప్రభుత్వం ప్రజలు ఇచ్చిన గెలుపును బాధ్యతగా భావించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోంది: ఎంపీ బాలసౌరి

గత ఐదేళ్లకు భిన్నంగా....గుడివాడ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్తా: ఎమ్మెల్యే రాము

ముందుగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాముకు గజ మాలలు వేస్తూ..... పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికిన మండల ప్రజలు.

నందివాడ సెంటర్లో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు.

ప్రజల నీరాజనాల మధ్య ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి.... పొలం పిలుస్తోంది వాల్ పోస్టర్స్ ఆవిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యే.

ముందుగా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము. సభలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎన్డీఏ కూటమి నాయకులు.





**ఎంపీ వల్లభనేని బాలశౌరి కామెంట్స్**

వైకాపా పాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టే పనిలో నిమగ్నమైంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యమిస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను వంద రోజు లోనే అమలు చేశాం.

సామాజిక పింఛన్ల పెంపు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, మెగా డీఎస్సీ, ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు వంటి హామీలు నెరవేర్చి కూటమి ప్రభుత్వం శభాష్ అనిపించుకుంటుంది.

వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు కళ్ళముందే కనిపిస్తున్నాయి.

కూటమి పార్టీకి 175 స్థానాలకు గానూ 164 ఎంఎల్ఏ సీట్లు ఇచ్చి గొప్ప విజయాన్ని అందించిన, ప్రజల అంచనాలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తాం.

సూపర్ సిక్స్ హామీలు అమలు దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్**

కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతప్రభుత్వంవల్లఏర్పడినదారుణపరిస్థితులను.....అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సరి చేసాం.

సీఎం చంద్రబాబుపై..... నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానివ్వను.

చరిత్రలో ఇప్పటివరకు ఏ పార్టీకి రానంత మెజార్టీ ఇచ్చిన నందివాడ మండల ప్రజలకు ధన్యవాదాలు.

గత ఐదేళ్లుగా ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను స్వయంగా చూశాను ప్రగతి పథంలో మనందరం ముందుకు వెళ్దాం.

జగన్ మూర?పు పాలనతో విసిగిపోయిన ప్రజలు..... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అందిస్తున్న జన రంజక పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీ,మండలటిడిపి అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, టిడిపి నాయకులు దారం శ్రీనివాసరావు, చాట్రగడ్డ రవికుమార్, కొల్లి సుధాకర్, నంబూరి రాకేష్, సీతయ్య , నేరుసు నాగరాజు , కొండలు, వీర్ల శివ, రాయపాటి రమేష్ , పంది దుర్గారావు, లోకేష్ , కొల్లి రమ్య , ఉప్పల వెంకటేశ్వరరావు , తాతనేని మురళి, కాకరాల సురేష్ , యలమంచిలి సతీష్ , యార్లగడ్డ రవి , మలిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , బాబి , అంజి రెడ్డి , రామకూరు సాల్మన్ రాజు, కమలయ్య, మసిముక్కు వేణు, సింగవరపు ప్రభాకర్ రావు, సింగవరపు బాబురావు,అందుగులయేసుపాదం,అడుసుమిల్లికృష్ణయ్య, రత్న ప్రసాద్ , లక్ష్మణరావు, స్వామి, కోనేరు వెంకన్న, సుబ్బారెడ్డి, యాదయ్య, సాంబయ్య, కొరకలేటి సతీష్ , సాంబశివరావు, నరేష్ , ఇస్సాకు, ప్రదీప్ ఎన్డీఏ కుటమీ పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 3 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులను పరిశీలించిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ .



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం సెప్టెంబర్ 24 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పి జె ఆర్ నగర్ లో రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను మరియు రూ.1 కోటి రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులను జి హెచ్ ఎం సి. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పి జె ఆర్ నగర్ లో 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఫంక్షన్ హాల్ నిర్మాణము మరియు 1 కోటి రూపాయల అంచనావ్యయం తో చిల్డ్రన్ పార్క్ నిర్మాణం చేపడుతున్నామని, పి జె ఆర్ నగర్ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఫంక్షన్ హల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్లు,జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకువస్తామని , చిల్డ్రన్ ప్లే ఐటమ్స్ ఏర్పాటు చేస్తాం అని, పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, పార్క్ లో ఉదయం ,సాయంత్రం వాకింగ్ కు వచ్చే పిల్లలు ,పెద్దలు , వృద్ధులు సేద తిరడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు,

పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగినది అని. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అని, కాంక్రీట్ కికారణ్యంలోపార్కులుఎంతగానో ఉపయోగపడతాయి అని, ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

ఫంక్షన్ హాల్ మరియు చిల్డ్రన్ పార్క్ నిర్మాణంల పై అధికారులకు ఎమ్మెల్యే గాంధీ పలు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఈ ఈ గోవర్ధన్ , ఏ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్ ,రవి , మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ ,జిల్లా గణేష్ , కాశినాథ్ యాదవ్, మరేళ్ల శ్రీనివాస్, దుర్గేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు అపవిత్రతపై సీబీఐతో విచారించాలి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి లేఖ శంతన్ రామరాజు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24



మానుకోట పట్టణ పరిధిలో కాసులకు కక్కుర్తిపడి తిరుమలను అపవిత్రం చేస్తారా..? ఇది ముమ్మాటికీ సనాతన ధర్మంపై దాడే. హిందువుల్లో అనైక్యతే వారి బలం. గత ఐదేళ్లలో వెంకన్నకు వచ్చిన ఆదాయ వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చెయ్యాలి. కొండపై జరుగుతున్నదోపిడీని అరికట్టాలి.శ్రీవారి ఆభరణాల్లో అవకతవకలేమైనా జరిగాయో పరిశీలించాలి. హిందూ సమాజం మొద్దునిద్ర వీడాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి లేఖ శంతన్ రామరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుపతి లడ్డూను అపవిత్రం చేసిన దోషులపై సీబీఐతో విచారణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. తిరుపతిలడ్డూప్రసాదంపైఉత్పన్నమైన పరిణామాలపై రాసిన లేఖను స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఏపీ సీఎం కు పోస్ట్ చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ లడ్డూ కల్తీవల్ల ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది వెంకన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు.

ఇది ముమ్మాటికీ సనాతన ధర్మంపై దాడే అని అన్నారు. గత ఐదేళ్లుగా కొండపై జరిగిన అవినీతిపై కమిషన్ ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. కాసులకు కక్కుర్తిపడి దేవుని సొమ్మును కాజేసిన దొంగలను కఠినంగా శిక్షించాలన్నారు.

ఆలయంలోకి అడుగుపెడితే భక్తులు నిలువు దోపిడీకిగురవుతున్నారన్నారు. కొండపై జరుగుతున్న కొండంత దోపిడీని అరికట్టి తిరుపతి ప్రాముఖ్యతను కాపాడాలన్నారు. వెంకన్నపై విష్వసం లేని వారిని అధికారులుగా నియమించొద్దన్నారు. పవిత్రమైన తిరుపతి లడ్డూ అపవిత్రం అయితే హిందూ సమాజం నిద్రపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. హిందువుల్లో ఉన్న అనైక్యత, పోనీలే పాపం, మనకెందుకులే అనే మూడు అవలక్షణాలు సనాతన ధర్మాన్ని అధర్మం పాలు చేస్తున్నాయని అసహనం వెళ్లగక్కారు. వేల కోట్ల ఆస్తులున్న వెంకన్న భక్తులకు కల్తీలేని లడ్డూను అందివ్వకపోవడం క్షమార్హం కాదన్నారు. గత ఐదేళ్లలో కొండపై జరిగిన అవకతవకలను వెలికి తీయలన్నారు.

ఇంకా ఈకార్యక్రమంలో నల్ల ఆవేత్ కుమార్, కొండి సాయికిరణ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ పై చర్యలు తీసుకున్న కలెక్టర్ కి ధన్యవాదాలు : కోలేటి భవాని శంకర్.

## - అక్రమాలపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేయాలి.



జన సముద్రం న్యూస్,పినపాక ,సెప్టెంబర్24.

ఏజెన్సీ నిబంధనలు అతిక్రమించి ఇష్టా రీతిన డబ్బులు దండుకున్న తాసిల్దార్ ని విదుల నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ పాటిల్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పినపాకలో స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విధుల నుంచి తొలగించబడ్డ తాసిల్దార్ తోట సూర్యనారాయణ పార్లమెంటు ఎన్నికలకు ముందు పదవి బాధ్యతలు స్వీకరించారని స్వీకరించిన కొద్ది రోజులకే కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని తాసిల్దార్ కార్యాలయాన్ని కేజీల లెక్కన అమ్ముకున్నారని ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజన, గిరిజనేతర అని తేడా లేకుండా చట్టానికి విరుద్ధంగా పట్టాలు చేసి రూ.2కోట్ల అవినీతికి పాల్పడ్డాడని తమ దగ్గర సమాచారం ఉందని తెలిపారు. ఎకరాకు లక్ష నుండి రెండు లక్షలు తీసుకొని వారసత్వ పట్టాలు మంజూరు చేసినాడు. గత రెండు మూడు సంవత్సరాలు, ఇటీవల కొన్న గిరిజనుల నుంచి గిరాజనేతరులు కొనుగోలు చేసిన భూములకు సైతం పట్టాలు చేసి పాసుబుక్కు ఇప్పించారని అన్నారు. సూర్యనారాయణ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో భూములకి ఇచ్చిన అన్ని పట్టాదారు పుస్తకాలపై విచారణ చేయడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ ని భవాని శంకర్ కోరారు.

ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అధికారులు దోచుకోవడం తగదని, నిస్వార్ధంగా సేవలందించాలని ఆయన అధికారులకు సూచించారు.

# వోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

## విద్యార్థుల ఎదుగుదలకు గురువులే గైడ్స్ గా వ్యవహరిస్తారు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 సెప్టెంబర్

హుజురాబాద్ వోపా (విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో 2023- 24 విద్యాసంవత్సరముకు గాను అత్యధిక ప్రతిభ కనబరిచిన ఎస్.ఎస్.సి మరియు ఇంటర్ విద్యార్థులకు స్థానిక వినాయక గార్డెన్స్ జమ్మికుంట యందు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వోపా హుజురాబాద్ అధ్యక్షులు కట్ట నాగభూషణాచారీ మాట్లాడుతూ నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాదులుగా ఎదగాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని సూచించారు.పుస్తకపఠనంభవిష్యత్తునిర్మాణంలోఉపయోగపడుతుంది. పుస్తకాలు లేని ఇల్లు ఆత్మ లేని శరీరం వంటిందని అభిప్రాయం వెల్లడించారు.

పుస్తకాలు ఆధునిక శాస్త్రీయ విజ్ఞాన భండాగారాలు అని సూచనలు చేశారు. విద్యార్థుల ఎదుగుదలకు గురువులు చేసే సేవలు వెలకట్టలేనివని తేల్చి చెప్పడం జరిగింది. మునిగంటి సత్యనారాయణ






సభాకార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వోపా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, తిప్పర్తి అంజయ్య, లింగ పట్ల సత్తయ్య, తులసీదాస్, భద్రాచారీ, సదానంద చారీ, యం.విద్యాసాగర్ హాజరయ్యారు.

ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్ విద్యార్థులకు ప్రథమ స్థానం పొందిన వారికి రూ: 1500, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ:1000, తృతీయ స్థానం పొందిన వారికి రూ: 500 చొప్పున పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాలు, మెమోలు అందజేయడం జరిగింది. ఉపాధ్యక్షులు మామిడోజు సదానంద చారి వందన సమర్పణతో ప్రతిభా పురస్కారాల కార్యక్రమాలు ముగిశాయి. ప్రతిభా పురస్కారాలు బహుమతి పొందిన వారు ఎస్.ఎస్.సి జాబితా 1.రాచకొండ అక్షర తండ్రి శ్రీనివాస్-I 2.రావుల వర్షిత్ తండ్రి వేణుగోపాల్- II 3.ఐలాపురం వరలక్ష్మి తండ్రి బ్రహ్మాచారి-II 4.ముంగల ఆశిష్ తండ్రిరమేష్-III ఇంటర్ లో ప్రతిభ పురస్కారాలు (బహుమతులు)పొందిన వారి జాబితా 1.ఐలాపురం లక్ష్మీప్రసన్న తండ్రి బ్రహ్మాచారి-సరిత 2.రావుల అరుణ్ తండ్రి వేణుగోపాల్- శ్రీలత

# బిజెపి లో చేరడం అంటే దేశ అభివృద్ధికి సహకరించడమే..

సెప్టెంబర్ 24 జనసముద్రంన్యూస్ చింతపల్లి విశేష్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈరోజు చింతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనముని రాములు సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కోఆర్డినేటర్ గోపిడి అనిల్ రెడ్డి గారు మాట్లాడుతూలి భారత ప్రధాని నరేంద్ర మోది గారు సంకల్పించిన వికసిత్ భారత్ కళా సహకారం కావాలంటే బిజెపిని మరింత బలోపేతం ఈ దేశంలో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు, భారతీయ జనతా పార్టీలో చేరడం అంటే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం లాంటిది... దేశంలో సుపరిపాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీలో చేరడం కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు,బిజెపి సభ్యత్వం కోసం అనూహ్య స్పందన





వస్తుందని అన్నారు చింతపల్లి మండలంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు ప్రతి బూతులో గడప గడపకు బిజెపిని తీసుకెళ్లి రాబోవు స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలో అత్యధిక సర్పంచులు, వార్డు సభ్యులు ,MPTC ,ZPTCలను గెలిపించుకోవడం కోసం ఇప్పటినుండే గ్రామాలలో అత్యధికంగా సభ్యత్వాలు చేసి గెలేపే లక్ష్యంగా ప్రాణాలిక చేసుకోవాలనివారు సూచించారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వేన్నం శేఖర్,, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాంగిర్ బాయ్, మండల ఉపాధ్యక్షులు కుందేళ్ల చెన్నయ్య యువమోర్చా మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం గజ్జ అభినవ్ , బూతు అధ్యక్షులు జక్కుల రమేష్,నేతల ఆంజనేయులు, మొగిలమోని రవి, పాలకూర రాజు, విక్రమ్ సింగ్ గడ్డి మహేందర్,బొల్లంచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ లోక్ అదాలత్ (వన్ టైం సెటిల్మెంట్)

జనసముద్రం న్యూస్ భీమారం

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భీమారం శాఖ లో గతంలో రుణాలు తీసుకోని చెల్లించనీ మొండి బకాయిదారులు ఈ నెల 28 (శనివారం) న జరిగే నేషనల్ లోక్ అదాలత్ లో పాల్గొని వన్ టైం సెటిల్మెంట్ ద్వారా రుణ విముక్తులు కావాలనీ, భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి.సుబ్బారెడ్డి తెలిపారు, ఈ అవకాశాన్నిప్రతి ఒక్క మొండిబకాయి ఖాతాదారులు సద్వినియోగపరుచుకోవాలనీ వారు తెలిపారు, మొండి బకాయి ఖాతాదారులు నేరుగా బ్యాంకు మేనెజర్ కానీ ఫీల్డ్ ఆఫీసర్ ను గానీ సంప్రదించగలరు.

# జాతీయ ఇంజనీర్ల దినోత్సవం

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ ఘన సన్మానం..

,యాదాద్రి భువనగిరి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24: భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్కాన్ఫరెన్స్హాల్లో మంగళవారం జాతీయ ఇంజనీర్ల దినోత్సవ వేడుక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కరిపే నర్సింగ్ రావు, రోటరి క్లబ్ ప్రధాన కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, రోటరీ క్లబ్ కోశాధికారి ఇటికాల దేవేంద్ర చారి పాల్గొని వారు మాట్లాడారు.ప్రపంచ ఆర్థికాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని అన్నారు.జాతి సంపదను ఔన్నత్యాన్ని చాటేది ఇంజనీర్లేనని కొనియాడారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య పాత్ర ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమాన్ని పురస్కరించుకుని సూపరిండెంట్ ఇంజనీర్ (ఆర్డబ్ల్యూఎస్) పోలేపల్లి వెంకట్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఐ బి) మహమ్మద్ ఖుర్షిద్ మోహినుద్దీన్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్డబ్ల్యూఎస్) కరుణాకర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) సురేందర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి ఆర్)బి సుధాకర్,ఎలక్ట్రికల్ ఇంజనీర్ సదయ్య లను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు చెన్న లక్ష్మణ్ ,జగన్మోహన్ రెడ్డి , శెట్టిబాలయ్య ,బండారి శ్రీనివాస్ ,మాజీ కార్యదర్శులు, మాజీ డైరెక్టర్లు,క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన తాసిల్దార్ పై సస్పెండ్ వేటు.

## - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



జనసముద్రం న్యూస్,పినపాక , సెప్టెంబర్ 24. పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ పై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సస్పెన్షన్ వేటు వేశారు. పినపాక మండలంలోని పలు గ్రామాలలో కోర్టు వివాదంలో ఉన్నభూములను, వారసత్వ భూములను అక్రమంగా మరొకరికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో పలువురు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో విచారణకు ఆదేశించిన కలెక్టర్ జరిగిన విచారణ లో రిజిస్ట్రేషన్ చేసినట్లు తేలడంతో బాధ్యుడైన తహసీల్దార్ సూర్య నారాయణ పైన సస్పెన్షన్ వేటు పడింది.జిల్లా కలెక్టర్ అనుమతులు లేకుండా హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు జైలు శిక్ష

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం లో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్ కు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 4000 రూపాయల జరిమానా విధిస్తూ తొర్రూర్ సీనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు అని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలిపినారు..

ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం 2013 సంవత్సరంలో అప్పటి తొర్రూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ధరావత్ రాజేష్ నాయక్ తొర్రూరు గ్రామపంచాయతీ ఆఫీస్ లో అర్ధరాత్రి ఒక మహిళతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడగా అప్పటి తొర్రూర్ ఎస్ఐ గా ఉన్న రాయల.వెంకటేశ్వర్లు పట్టుకొని కేసు నమోదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు విచారణ చేపట్టి కోర్టులో చార్జీషీట్ ఫైల్ చేయనైనది.

సాక్షాదారులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి గణేష్ ఆనంద్ ,రేవతి దేవి కేసు వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించి తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 4 వేల జరిమానా విధించడం జరిగింది.

# మధిర మునిసిపాలిటీ పరిది ఇల్లెందులపాడు గ్రామంలో వంట గ్యాస్ సిలిండర్ల మహాలక్ష్మి పథకం అభయ హస్తం కార్యక్రమం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 24,

ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గార్ల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలలో భాగంగా అభయ హస్తం కార్యక్రమం ద్వారా 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నది. కాబట్టి ఈరోజు ఇల్లెందులపాడు గ్రామంలో 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధిని పొందే వినియోగదారులకు ఎల్పిజి గ్యాస్ బాండ్ పేపర్లను ఇల్లెందులపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సామినేని రామనాథం లబ్ధి పొందిన వినియోగదారులకు అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల గాంధీ పదం అధ్యక్షుడు బోడేపూడి గోపీనాథ్ టౌన్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోటా డేవిడ్ ,కంభంపాటి మురళి, అబ్బిన బోయిన శ్రీను, భీమనపల్లి సాంబశివరావు, తాళ్లూరి రాధా కుమార్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ కమ్ జూనియర్ కాలేజ్ నందు జనరల్ అవేర్నెస్ మీటింగ్ ని కండక్ట్ చేయడం జరిగింది. ఈ మీటింగ్ లో దాదాపు 800 మంది స్టూడెంట్స్ అటెండ్ కావడం జరిగింది, ఎవరు కూడా చెడు అలవాట్లకు గురిగావద్దని మైనర్స్ డ్రైవింగ్ చేయొద్దని సెల్ఫోన్లకి టీవీలకి సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని క్యాంపస్ ను దాటి పర్మిషన్ లేకుండా బయటికి వెళ్లరాదని రోడ్ల పైన అనవసరంగా తిరగ వద్దని, చెడ్డ వ్యక్తులతో స్నేహం చేయకూడదని ఎవరైనా గంజాయిని సేల్ చేసిన స్వీకరించిన పోలీస్ కి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని




తెలియజేయడం జరిగింది. ఇట్టి మీటింగ్లో మునగాల ఎస్ఐ , ప్రిన్సిపల్ గారు మిగతా ఫ్యాకల్టీ అందరు కూడా పార్టిసిపేట్ చేయడం జరిగింది.

# డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ ఆకస్మికంగా పర్యటించారు



కొడంగల్ మండల్ దౌల్తాబాద్. సెప్టెంబర్ 24 జనసముద్రం న్యూస్

మంగళవారం వికారాబాద్ జిల్లా డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ ఆకస్మికంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలను సందర్శించి,పరిసరాలను పరిశీలించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్, సెక్రెటరీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# వివిధ శాఖల అధికారులతో తహసిల్దార్ సమావేశం

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 24 గౌరవ కలెక్టర్ సూర్యాపేట ఆదేశానుసారం ఈ రోజు తహసిల్దార్ కార్యాలయం లో స్థానిక తహశీల్దార్ వి. ఆంజనేయులు ఎంపిడిఓ, ఏ ఈ ఓ ఎస్ మరియు ఇరిగేషన్ సిబ్బంది తో సమావేశం నిర్వహించనైనది. ఎన్ ఎస్ పి కెనాల్ ద్వారా రైతులకు నీళ్ల సరఫరా సవ్యంగా జరుగుచున్నదా లేదా విషయమై చర్చించడమైనది. రైతులకు ఎలాంటి ఇబ్బందీ జరగకుండా చూడాలని మరియు చివరి రైతుకు కూడా నీళ్లు వెళ్లే విధంగా చూడాలని సూచించనైనది. ప్రతి రోజూ ఫీల్డ్ లో పరిశీలన జరుపాలని అదేశించనైనది. ఎంపిడిఓ రమేష్ దీన్



దయాళ్, ఏ ఈ ఓ ఎస్ నాగు, ఇషా, భవాని, రమ్యశ్రీ లు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు పంపిణీ



కొడంగల్ మండల్ సెప్టెంబర్ 24 జనసముద్రం న్యూస్ కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులోని రేషన్ షాప్-4 దగ్గర కౌన్సిలర్ మధు సుదన్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి దేవేందర్ లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మధు సుదన్ యాదవ్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అందరికి గ్యాస్ సబ్సిడీని వర్తింప జేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ప్రభుత్వం మహిళలకు రూ.2500, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందించాలన్నారు. రైతు రుణ మాఫీని రైతులందరికీ వర్తింప జేయాలన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి 10 లక్షల ప్రమాద బీమా




బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 24: మండల పరిషత్ కార్యాలయము, బొనకల్లు నందు పోస్టల్ శాఖ వారిచే క్యాంప్ ఏర్పాటు చేసి ఎంపిడివో ఆధ్వర్యంలో 22 గ్రామ పంచాయతీ ల నందు పని చేయుచున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి (ఎంపీ డబ్ల్యూ ఎస్) వారి కుటుంబ సంక్షేమం కోసం పోస్టల్ ఇన్స్యూరెన్స్ ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కవర్ అయ్యే విధంగా పోస్టల్ ఇన్స్యూరెన్స్ పాలసీలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందిక తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి , ప్రాణాలు కాపాడండి ,రక్తదానం చేసిన మల్లెల అఖిల్ కి హృదయపూర్వక అభినందనలు - మద్దాల ప్రభాకర్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 24, రక్తదానం చేసి నిండు ప్రాణాలు కాపాడాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా దేశినేనిపాలెం గ్రామనికి చెందిన పంతంగి వేంకటేశ్వర్లు (65) వృద్ధుడుకి రక్తం తక్కువతో బాధపడుతూ మధిర గవర్నమెంట్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లకి అడగగనే వెంటనే స్పందించి ఎ ం రక్తదానం చేసిన మల్లెల అఖిల్ ను డీ వై యఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ రక్తదానం చేసి నిండు ప్రాణాలు కాపాడాలని రక్తదానంతో అత్యవసర రోగులకు రక్తం ఇచ్చే అవకాశం ఉంటుందని ఫలితం వారి ప్రాణాలను కాపాడగలుగుతామన్నారు. భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా నేటికి 3689 మంది రక్తదానం చేశారని రక్తదానం చేసేందుకు యువత మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమము లో వ్యవసాయ కార్మిక సంఘం మండలమధిర ,నాయకులు అల్లూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram